షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 247 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 19 జూలై 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 247 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 19 july 2024 PAGES : 8 PRICE : 5/-

## మళ్లీ తెరిచిన పూరీ జగన్నాథ రత్న భండార్

- ఇంకా కొన్ని విలువైన వస్తువులను తరలించకపోవడంతో మళ్లీ తెరిచినట్లు అధికారుల వెల్లడి
- వాటిని తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌కు బదిలీ
- సంప్రదాయ దుస్తులు ధరించిన వ్యక్తులను మాత్రమే ట్రెజరీలోకి అనుమతి
- తాళం మాయంపై వివాదం..



## అభ్యర్థుల వివరాలు బహిర్గతం కాకుండా చూసుకోవాలి

- నీట్-యూజీపై ఎన్‌టీఏకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు!
- జులై 20 మధ్యాహ్నం 12 గంటల్లోపు నీట్ ఫలితాలు విడుదల చేయండి
- ఫలితాలను అధికారిక ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి ఆదేశం






# ఉద్యోగ కల్పనే లక్ష్యంగా..

- ఏపీలో కొత్త పథకాన్ని ప్రకటించిన 'సెక్'
- ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత హామీల అమలుపై దృష్టిసారించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రానికి ఎక్కువగా పెట్టుబడులు తీసుకురాగలిగితే అభివృద్ధితో పాటు ఉద్యోగాల కల్పన
- నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయనే దిశగా ఆయన ప్రణాళికలు
- తాజాగా ప్రభుత్వానికి బాసటగా ఉండేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకు
- ఉద్యోగాల కల్పన చేయబోతోన్న జాతీయ కోడిగుడ్ల సమన్వయ సంఘం
- ఒక్కో బండికి ముగ్గురు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాకు 100 మంది చొప్పున 26 జిల్లాల నుంచి 2,600 మంది ఎంపిక

**అమరావతి**

ఏపీలో అధికారంలోకి వస్తే ఐదు సంవత్సరాల కాలంలో నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆ పార్టీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత హామీల అమలుపై దృష్టిసారించారు. గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించాలంటే అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని పయనింప చేయడం ఒక్కటే మార్గమని చంద్రబాబు భావిస్తున్నారు. రాష్ట్రానికి ఎక్కువగా పెట్టుబడులు తీసుకురాగలిగితే అభివృద్ధితో పాటు ఉద్యోగాల కల్పన జరుగుతుందని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయనే దిశగా ఆయన ప్రణాళికలు రచిస్తున్నారు. నైపుణ్య గణనపైనే సంతకం అధికారం చేపట్టిన వెంటనే నైపుణ్య గణనపై ముఖ్యమంత్రి సంతకం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు ఎంతమంది ఉన్నారు? వారికి ఉద్యోగాలు కల్పించాలంటే నైపుణ్యాన్ని పెంచడం ఎలా? అనేదానిపై ఈ గణన జరుగుతుంది. తాజాగా ప్రభుత్వానికి బాసటగా ఉండేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. జాతీయ కోడిగుడ్ల సమన్వయ సంఘం ఉద్యోగాల కల్పన చేయబోతోంది. ఒక్కో బండికి ముగ్గురు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాకు 100 మంది చొప్పున 26 జిల్లాల నుంచి 2,600 మందిని ఎంపిక - మిగతా 3లో



# వైసీపీ హయాంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం

- హోంమంత్రి వంగలపూడి అనిత
- చంద్రబాబు పాలనలో శాంతిభద్రతలు.. అదుపులో ఉంటాయని ప్రజలకు తెలుసు
- గత ఐదేళ్లలో టీడీపీ, బీజేపీ, జనసేన నేతలతో పాటు సాధారణ ప్రజలు కూడా ఇబ్బందులు పడ్డారు
- ప్రజలు ఇచ్చిన మద్దతును ఓర్చుకోలేక పోతున్నారు

**అమరావతి**

సైకో జగన్ పాలనలో శాంతిభద్రతలను.. ఎలా వాడుకున్నారో అందరికీ తెలుసునని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. కొన్ని అరాచక శక్తులు తమ ప్రభుత్వ హయాంలో అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు పాలనలో శాంతిభద్రతలు.. అదుపులో ఉంటాయని ప్రజలకు తెలుసునని అన్నారు. గత ఐదేళ్లలో టీడీపీ, బీజేపీ, జనసేన నేతలతో పాటు సాధారణ ప్రజలు కూడా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గత ఐదేళ్లుగా చంద్రబాబు, - మిగతా 3లో

# ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది



- ఎవరి స్థాయిలో వాళ్లు అమలు చేస్తున్నారని మండిపాటు
- హత్యలు, అత్యాచారాలకు చిరునామాగా ఏపీని మార్చేశారని ఆరోపణ
- అధికారం శాశ్వతం కాదన్న సంగతి గుర్తెరగాలంటూ చంద్రబాబుకు హితవు

ఆంధ్రప్రదేశ్ లో రాక్షస పాలన కొనసాగుతోందని, రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ చీఫ్ జగన్ మండిపడ్డారు. వినుకొండలో వైసీపీ కార్యకర్త రషీద్ హత్యపై జగన్ స్పందించారు. రషీద్ కుటుంబానికి సానుభూతి తెలిపారు. కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టి నెలన్నర రోజులు మాత్రమే అయిందని గుర్తుచేశారు. ఈలోపే రాష్ట్రాన్ని హత్యలు, అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్ గా మార్చేశారంటూ టీడీపీ సర్కారుపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో లా అండ్ - మిగతా 3లో



## పిన్నెల్లికి బిగ్ షాక్.. ఇప్పట్లో కష్టమే!

- మాజీ శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టయ్యి.. నెల్లూరు సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉంటున్న సంగతి తెలిసిందే.
- ఇప్పటికే పలుమార్లు బెయిల్‌కు దరఖాస్తు చేసుకోగా షాక్ తగిలిన సంగతి తెలిసిందే.
- తాజాగా మరోసారి కూడా బెయిల్ ఇవ్వడానికి న్యాయస్థానం నిరాకరించింది

# ఆ చీకటి రోజులు పోయాయి

- జగన్ వ్యాఖ్యలపై మంత్రి లోకేష్ కౌంటర్..
- హింస, విధ్వంసం, అరాచకం, అన్యాయం, అక్రమం, అవినీతి గురించి జగన్ మాట్లాడడం రోత పుట్టిస్తోంది
- అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మిగిలిన ఆ అరాచకపు ఆనవాళ్లను కూడా కూకటివేళ్లతో పెకిలించి వేస్తోంది
- ఫేక్ ప్రచారాలతో అబద్ధపు పునాదులపై మళ్లీ నిలబడాలని చూస్తున్నారు



**అమరావతి**

వైసీపీ అధ్యక్షుడు మాజీ సీఎం జగన్ ఎక్స్ వేదికగా చేసిన వ్యాఖ్యలపై విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ కౌంటరిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ.. హింస, విధ్వంసం, అరాచకం, అన్యాయం, అక్రమం, అవినీతి గురించి జగన్ మాట్లాడడం రోత పుట్టిస్తోందన్నారు. బాధితులనే నిందితులుగా చేసి గవర్నమెంట్ టెర్రరిజానికి పాల్పడిన ఆ చీకటి రోజులు రాష్ట్రంలో పోయి నెల దాటిందన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మిగిలిన ఆ అరాచకపు ఆనవాళ్లను కూడా కూకటివేళ్లతో పెకిలించి వేస్తోందని అన్నారు. ప్రజా తీర్పుతో ఉనికి కోల్పోయిన జగన్మోహన్ రెడ్డి తాను పేటెంటు పొందిన ఫేక్ ప్రచారాలతో - మిగతా 3లో

# ఆ చీకటి రోజులు పోయాయి

-మొదటిపేజీ తరువాయి

అబద్ధపు పునాదులపై మళ్లీ నిలబడాలని చూస్తున్నారని మంత్రి లోకేష్ విమర్శించారు. అందుకే రాష్ట్రంలో ఎక్కడ ఏం జరిగినా హత్యా రాజకీయాలంటూ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. శవాలతో రాజకీయాలు చేసే మీ విష సంస్కృతికి ప్రజలు ఇచ్చిన తీర్పే మొన్నటి ఎన్నికల ఫలితాలు అని ఇంకా అర్థం చేసుకోకపోతే ఎలా? అని అన్నారు. నేరాలు చేసి... మళ్లీ వాటిని వేరే వారిపై నెట్టడం అనే జగన్ కపట నాటకాలకు కాలం చెల్లిందన్నారు. ప్రజల రక్షణకు కట్టుబడి ఉన్నామని, ఏ ఘటననూ ఉపేక్షించేది లేదని, ఏ నిందితుడినీ వదిలేది లేదని స్పష్టం చేశారు. బెంగళూరు యలహంక ప్యాలెస్‌లో కూర్చుని ఇక్కడ కుట్రలు అమలు చేయాలంటే కుదరదన్నారు. మీ హెచ్చరికలకు భయపడే ప్రభుత్వం కాదని, ప్రజలకు, వారి మానప్రాణాలకు జవాబుదారీగా ఉండే ప్రజా ప్రభుత్వం ఇదని



మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

కాగా రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి (%ఖీశీతీఎవతీ జవీ "హా జీుస్త్రుఅఎశీష్ట్రుఅ =వ౧౯౯ఎ%) విమర్శలు చేశారు. వినుకొండలో నడిరోడ్డులో జరిగిన హత్యాకండపై గురువారం ట్విట్టర్ వేదికగా ఆయన స్పందిస్తూ... లా అండ్ ఆర్డర్ అన్నది ఎక్కడా కనిపించడంలేదన్నారు. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. వైయస్సార్‌సీపీని అణగదొక్కాలన్న కోణంలో ఈ దారుణాలకు పాల్పడుతున్నారని జగన్ మండిపడ్డారు. కొత్త ప్రభుత్వం వచ్చి నెలన్నర రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్ అంటే హత్యలు, అత్యాచారాలు, రాజకీయ కక్షలతో చేస్తున్న దాడులు, విధ్వంసాలకు చిరునామాగా మారిపోయిందన్నారు. నిన్నటి వినుకొండ హత్య ఘటన దీనికి పరాకాష్ట అంటూ విరుచుకుపడ్డారు. నడిరోడ్డుపై జరిగిన ఈ దారుణ కాండ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి సహా బాధ్యతతో వ్యవహరించాల్సిన వ్యక్తులు రాజకీయ దురుద్దేశాలతో వెనకుండి ఇలాంటి దారుణాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఎవరి స్థాయిలో వాళ్లు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, పోలీసు సహా యంత్రాంగాలన్నింటినీ నిర్వీర్యం చేశారంటూ జగన్ ట్వీట్ చేశారు.

# ఎర్ర మట్టి దిబ్బలపై సీఎంవో ఆరా...

**నివేదికకు ఆదేశం**

**విశాఖపట్టణం :** విశాఖలో భౌగోళిక వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిన ఎర్ర మట్టి దిబ్బల్లో యథేచ్ఛగా తవ్వకాలు జరిగాయి. భీమిలి ఎర్ర మట్టి దిబ్బలను భారీ యంత్రాలతో తవ్వేస్తూ లారీల్లో తరలిస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎర్రమట్టి దిబ్బల విధ్వంసంపై ఏపీ సీఎంవో స్పందించింది. తవ్వకాలు నిలిపి వేయాలని జిల్లా అధికారులను ఆదేశించింది. అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పర్యావరణానికి హాని కలిగించే చర్యలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ తవ్వకాలపై పూర్తి వివరాలతో నివేదిక అందించాలని విశాఖ జిల్లా కలెక్టర్ ను ఆదేశించింది.ఎర్రమట్టి దిబ్బలు ముప్పులో ఉన్నాయని పర్యావరణ వేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినా అధికారుల అండదండలతో కొందరు యథేచ్ఛగా తవ్వకాలు కొనసాగిస్తు?న్నారని ఆరోపణలు వస్తున్నాయి. గత ప్రభుత్వంలో ఎర్రమట్టి దిబ్బల్లో తవ్వకాలు జరగగా...వివాదాస్పదం అయ్యింది. తాజాగా మరోసారి ఈ విషయం తెరపైకి వచ్చింది. విశాఖ భీమిలి ఎర్రమట్టి దిబ్బల అక్రమ తవ్వకాలపై ప్రభుత్వ యంత్రాంగం స్పందించింది. తవ్వకాలు జరిగిన ప్రాంతాన్ని విశాఖ జేసీ మయూర అశోక్ తన బృందంతో పరిశీలించారు. ఏ మేరకు తవ్వకాలు జరిపారో అంచనా వేసి నివేదిక సిద్ధం చేస్తున్నారు. తవ్వకాలపై నివేదిక అందించాలని సీఎంవో ఆదేశించింది.విశాఖ జిల్లా భీమిలి కో ఆపరేటివ్ సొసైటీకి చెందిన భూములు ఎర్రమట్టి దిబ్బల్లో ఉన్నాయి. ఇక్కడ లేఅవుట్ వేసేందుకు 2016లో వీఎంఆర్‌డీఏకి దరఖాస్తు చేసుకోగా అనేక షరతులు విధించింది. భూవినియోగ మార్పిడి ఫీజు చెల్లించాలని, జిల్లా కలెక్టర్, ఏపీ కోస్టల్ మేనేజ్మెంట్ జోన్, కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ, నేషనల్ మాన్యుమెంట్ అథారిటీ, రక్షణ శాఖ నుంచి అనుమతులు పొందాలని తెలిపింది. భీమిలి కో ఆపరేటివ్ సొసైటీకి చెందిన చెబుతున్న భూమిలో భౌగోలికి వారసత్వ సంపదగా గుర్తించిన ఎర్రమట్టి దిబ్బలు 94.65 ఎకరాల్లో ఉందని, అది మినహాయించి 279.31 ఎకరాలు మాత్రమే



సొసైటీకి చెందుతుందని గతంలో వీఎంఆర్డీఏ స్పష్టం చేసింది.సొసైటీ వాళ్లు లేఅవుట్ వేస్తే 75 ఎకరాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఒక్కొక్కరికి 75 గజాలకు మించకుండా ప్లాట్లు కేటాయించాలని అధికారులు ఆదేశించారు. అలాగే ఎర్రమట్టి దిబ్బలు పక్కనే ఉన్నందున బఫర్‌జోన్ ఏర్పాటు చేయాలని సూచించారు. భూవినియోగ మార్పిడి కింద సొసైటీ వీఎంఆర్డీఏకు సుమారు రూ. 3 కోట్లు వరకు ఫీజు చెల్లించింది. మిగిలిన అనుమతులు లేకపోవడంతో అప్పట్లో సొసైటీ దరఖాస్తును వెనక్కి పంపారు. తాజాగా సొసైటీ మళ్లీ లేఅవుట్ వేసేందుకు పనులు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇది జీవీఎంసీ పరిధిలో ఉండడంతో.. అక్కడ డబ్బులు కట్టి అనుమతి కోరినట్లు తెలుస్తోంది. అక్కడ కూడా లేఅవుట్ దరఖాస్తు సమర్పించలేదని, భూమి చదును చేయడానికి మాత్రమే రూ.5 కోట్ల వరకు చెల్లించినట్టు తెలుస్తోంది. అయితే జీవీఎంసీ ఎందుకు అనుమతులు ఇచ్చింది, దరఖాస్తు చేసింది ఎవరు, దీని వెనకున్నది ఎవరనేది విచారణలో తెలియాల్సి ఉంది.ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్రమట్టి దిబ్బల్లో తవ్వకాలు జరుగుతున్నాయని భీమిలి తహసీల్దార్ గుర్తించారు. దీంతో ఆయన మంగళవారం తవ్వకాలు జరుపుతున్న ప్రదేశాన్ని పరిశీలించి, పనులు ఆపాల్సిందిగా చెప్పారు. అనుమతులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తహసీల్దార్ చెప్పారు. వారసత్వ సంపద ప్రదేశం కాబట్టి దిల్లీ స్థాయిలో అనుమతులు కావాల్సి ఉంటుందన్నారు. అయితే ఎలాంటి అనుమతులు తీసుకోకుండా గత మూడు నెలలుగా పనులు జరుగుతుంటే అధికారులు పట్టించుకోలేదంటే అనుమానాలు కలుగుతున్నాయని పర్యావరణ వేత్తలు అంటున్నారు. ఎర్రమట్టి దిబ్బలను భారీ యంత్రాలతో తవ్వి లారీల్లో మట్టిని తరలించుకుపోతున్నా గనుల శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు.

# విజయసాయిరెడ్డికి దొరకని సానుభూతి

**విశాఖపట్టణం :** ఎన్నికల్లో ఓడిపోయిన వైఎస్ఆర్‌సీపీ ఇప్పటికీ తేరుకోలేదు. ఆ పార్టీలోని కీలక నేతలు ఒకరిపై ఒకరు అంతర్గత రాజకీయాలు చేసుకుంటున్నారు. ఈ విషయాన్ని విజయసాయిరెడ్డి పరోక్షంగా బయట పెట్టారు. వైసీపీలో అత్యంత కీలకంగా వ్యవహరించిన విజయసాయిరెడ్డి తాజాగా ఓ మహిళకు పుట్టిన బిడ్డ విషయంలో వివాదంలో చిక్కుకున్నారు. ఈ వివాదం సృష్టించినది సొంత పార్టీ నేతలేనని ఆయన అంటున్నారు. అయితే ఆ విషయాలను విస్తృతంగా ప్రచారం చేసిన మీడియాపై ఆయన అసభ్యకరంగా తిట్లందుకున్నారు. అది కూడా వివాదాస్పదమయింది. ఇంత జరుగుతున్నా ఆయనకు సొంత పార్టీ నుంచి మద్దతు లభించడం లేదు. వైఎస్ఆర్‌సీపీ ఆస్థాన మీడియాలోనూ ఆయనకు మద్దతు లేదు. ఒకప్పుడు ఆయన చుట్టూ తిరిగిన నేతలు ఇప్పుడు ఆయనకు మద్దతుగా మాట్లాడేందుకు రావడం లేదు. పార్టీ హైకమాండ్ కు ఇష్టం లేనందునే ఎవరూ సపోర్టు చేయడం లేదని.. అందుకే ఆయన సొంత చానల్ పెట్టుకుంటానని ప్రకటించారని అంటున్నారు. విజయసాయిరెడ్డి ఒకప్పుడు పార్టీలో నెంబర్ టూగా ఉండేవారు. కానీ ఇటీవల ఆయన నెంబర్ ఎంతో ఎవరికీ తెలియడం లేదు. జగన్ నివాసంలో ఆయన కనిపించి చాలా కాలం అయింది. నెల్లూరు జిల్లాలో విజయం కోసం ఆయన సీరియస్ గా ప్రయత్నించలేదన్న సమాచారం పార్టీ హైకమాండ్ కు ఉండటంతో జగన్ అసంతృప్తిగా ఉన్నారన్న ప్రచారం జరిగింది. తర్వాత ఆయనను కేవలం రాజ్యసభ పక్ష నేతగా మాత్రమే ఖరారు చేశారు. పార్లమెంటరీ పార్టీ నేతగా వైవీ సుబ్బారెడ్డిని నియమించారు. ఆ తర్వాత కూడా పార్టీ కార్యక్రమాల్లో విజయసాయిరెడ్డి ప్రాధాన్యత తగ్గిపోతూ వస్తోంది. తాజాగా ఆయనపై ఓ వివాదం బయటకు వచ్చింది. ఆ అంశంపై ఆయన ప్రెస్ మీట్ పెట్టేందుకు విశాఖ వచ్చారు. ఆయనతో పాటు ఆ మీడియా సమావేశంలో పాల్గొనేందుకు ఒక్క విశాఖ నేత కూడా రాలేదు. ప్రకాశం జిల్లాకు చెందిన జూపూడి ప్రభాకర్ మాత్రమే వచ్చారు. ఆ తర్వాత కూడా ఆయనపై వస్తున్న విమర్శలకు.. ఆయనను సమర్థించేందుకు ఒక్కరూ ముందుకు రాలేదు. విజయసాయిరెడ్డి 70 ఏళ్లకు దగ్గర పడుతున్నారు. ఇలాంటి సమయంలో ఓ అధికారిణికి పుట్టిన బిడ్డకు ఆయనే తండ్రి



అనే ఆరోపణలు వస్తున్నాయి. స్వయంగా ఆ అధికారిణి భర్తే ఆ ఆరోపణలు చేయడంతో మీడియా విపరీతమైన హైప్ ఇచ్చింది. గతంలో వైసీపీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని కొన్ని మీడియా చానళ్లపై కేసులు పెట్టారు. ఆ చానళ్లు విజయసాయిరెడ్డిపై వచ్చిన ఆరోపణలను ఎక్కువగా ప్రచారం చేశాయి. దీంతో ఆయన ఫ్రస్ట్రేషన్ కు గురయ్యారు. విశాఖలో మీడియా సమావేశం పెట్టి ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. మీడియాపై తిట్లందుకున్నారు. ఈ వ్యవహారంలో విజయసాయిరెడ్డి చాలా ఫ్రస్ట్రేషన్ కు గురయ్యారు. ఈ వయసులో తనపై వచ్చిన నిందల్ని అందరూ నమ్మేలా ప్రచారం చేస్తున్నారని ఆయన బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఆయనకు సొంత పార్టీ నుంచి మద్దతు లభించడం లేదు. విజయసాయిరెడ్డి మంచోడని ఆయనపై కుట్ర చేస్తున్నారని ఒక్కరంటే ఒక్క వైసీపీ నేత ఆయనకు మద్దతుగా రాలేదు. చివరికి వైసీపీ ఆస్థాన మీడియాలనూ ఆయన వాదనకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు. దీంతో విజయసాయిరెడ్డిది వ్యక్తిగత వివాదమని పార్టీతో సంబంధం లేదన్న సంకేతాలను పంపాలని వైసీపీ నిర్ణయించుకుందని అర్థమవుతుంది. అసలు విజయసాయిరెడ్డి తనపై కుట్ర సొంత పార్టీలోని ముఖ్య నేతలే చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. వారి గురించి తాను బండారం బయట పెడతానంటున్నారు. అంటే.. విజయసాయిరెడ్డి టీడీపీపైన లేదా మీడియాపైనకాదు.. సొంత పార్టీ నేతలపైనే పోరాడుతున్నారని అనుకోవచ్చు. ఈ పోరాటంలో ఆయనకు జగన్ మద్దతు లభించడం లేదని అర్థమవుతుంది. ఆయన విజయసాయిరెడ్డికి అనుకూలంగా ఉంటే పార్టీ నేతలంతా మద్దతుగా ఉండేవారు. అలాగే వైసీపీ సా న ు క ూ ల వి ూ డి య ా లో న ూ విజయసాయికి మద్దతు లేదంటే ఆయనను పార్టీ వద్దనుకున్నట్లే అనుకోవచ్చు. అందుకే విజయసాయిరెడ్డి సొంత మీడియా పెడతానని ప్రకటనలు చేశారని అంటున్నారు. 2019 ఎన్నికల సమయంలో విజయసాయిరెడ్డి వైసీపీకి పిల్లర్ లా వ్యవహరించారు. ఆయనే అన్ని వ్యవహారాలు చక్కబెట్టారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజున జగన్ తన విజయానందాన్ని విజయసాయిరెడ్డితోనే మొదటగా పంచుకున్నారు. తర్వాత ఆయన ఉత్తరాంధ్ర ఇంచార్జ్ బాధ్యతలు తీసుకున్నారు. అక్కడ్నుంచి జగన్ తో గ్యాప్ పెరుగుతూ వచ్చిందని చెబుతారు. ఆయన నెంబర్ టూ పొజిషన్‌ను సజ్జల రామకృష్ణారెడ్డి పొందారని అంటారు. ఇప్పుడు విజయసాయిరెడ్డికి పార్టీలో నిలువ లేకుండా పోయింది. ఈ మధ్యలో ఏం జిరగిందో ఆ పార్టీ నేతలకే ఎక్కువగా తెలుసని అంటున్నారు. విజయసాయిరెడ్డి బీజేపీలోచేరుతారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆయనకు ఇంకా నాలుగేళ్లకుపైగా రాజ్యసభ పదవీ కాలం ఉంది. సొంత పార్టీలో దూరం పెడుతూండటంతో ఆయనకు ఏం చేయాలో అర్థం కావడం లేదని చెబుతున్నారు. ఈ క్రమంలో ఆయన బీజేపీ హైకమాండ్ తో టచ్ లోకి వెళ్లారని చెబుతున్నారు. మొత్తంగా విజయసాయిరెడ్డి రాజకీయ జీవితం కీలక మలుపులు తిరగనుంది.

## పిన్నెల్లికి బిగ్ షాక్.. ఇప్పట్లో కష్టమే!

నెల్లూరు/అమరావతి: మాచర్లలో రాజకీయ అరాచకాలకు కేరాఫ్‌గా ఉన్న వైసీపీ మాజీ శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టయ్యి.. నెల్లూరు సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉంటున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలుమార్లు బెయిల్‌కు దరఖాస్తు చేసుకోగా షాక్ తగిలిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా



మరోసారి కూడా బెయిల్ ఇవ్వడానికి న్యాయస్థానం నిరాకరించింది. పిన్నెల్లి బెయిల్ పిటిషన్‌ను న్యాయమూర్తి కొట్టేశారు. దీంతో మాజీ ఎమ్మెల్యేకు బిగ్ షాక్ తగిలినట్లయ్యింది. కాగా.. ప్రస్తుతం నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీగా పిన్నెల్లి ఉన్నారు.

అరెస్ట్ ఇలా..!

ఈవీఎం ధ్వంసం, సీఐపై దాడి, టీడీపీ ఏజెంట్లపై దౌష్ట్యానికి పాల్పడిన కేసుల్లో జూన్–26న నరసరావుపేటలో ఆయన్ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో ఆయన వేసిన పిటిషన్లు పలుమార్లు తిరస్కరణకు గురయ్యాయి. ఆ వెంటనే పోలీసులు రంగంలోకి దిగి.. అరెస్ట్ చేశారు. పోలింగ్ రోజు, ఆ తర్వాత మొత్తం పిన్నెల్లిపై 14 కేసులు నమోదయ్యాయి. వీటిలో మూడు హత్యాయత్నం కేసులు ఉన్నాయి. పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఈవీఎంను ధ్వంసం చేస్తున్న సీసీ టీవీ ఫుటేజీ బయటకు వచ్చింది కాబట్టి పిన్నెల్లిపై పోలీసులు అరెస్టు చేయగలిగారు. అదే గనుక ఈ దృశ్యాలు బయటకు రాకుంటే పిన్నెల్లి చేసిన సవాలక్ష పాపాల్లాగే ఈ నిజం కూడా సమాధి అయిపోయేదే. ఎన్నికలు జరిగిన మే 13వ తేదీన కేపీ గూడెం, రాయవరం పోలింగ్ బూత్‌లపై దాడులు చేశారు. పోలింగ్ కేంద్రంలో ఉన్న టీడీపీ ఏజెంట్లపై హత్యాయత్నం చేశారు.

నాకేం తెలియదు..!

పోలింగ్ రోజున పల్నాడు జిల్లా, రెంటచింతల మండలం, పాలువాయి గేటు పోలింగ్ కేంద్రానికి తాను వెళ్లలేదని, ఈవీఎం పగులగొట్టలేదని, అసలు నంబూరి శేషగిరిరావు ఎవరో తనకు తెలియదని పోలీసు విచారణలో పిన్నెల్లి చెప్పడం గమనార్హం. అసలు ఆరోజు తన వెంట గన్‌మెన్ కూడా లేరని చెప్పారాయన. మొత్తానికి చూస్తే.. పిన్నెల్లికి ఇప్పట్లో బెయిల్ వచ్చే పరిస్థితి కనిపించట్లేదని న్యాయ నిపుణులు చెబుతున్నారు.

## ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది

-మొదటిపేజీ తరువాయి

ఆర్డర్ అన్నది ఎక్కడా కనిపించడంలేదని, ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ కరవైందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీని అణగదొక్కడమే లక్ష్యంగా ఈ దారుణాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాజకీయ కక్షతో దాడులకు తెగబడుతున్నారని జగన్ విమర్శించారు. వినుకొండలో



బుధవారం రాత్రి జరిగిన హత్య రాజకీయ కక్ష సాధింపునకు పరాకాష్ఠ అని చెప్పారు. ఈ దారుణం ప్రభుత్వానికి సిగ్గుచేటని మండిపడ్డారు. ముఖ్యమంత్రి సహా బాధ్యతతో వ్యవహరించాల్సిన వ్యక్తులు రాజకీయ దురుద్దేశాలతో ఇలాంటి దారుణాలను ప్రోత్సహిస్తున్నారని జగన్ ఆరోపించారు. ఎవరి స్థాయిలో వాళ్లు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, పోలీసు సహా యంత్రాంగాలన్నింటినీ నిర్వీర్యం చేశారని అన్నారు. దీంతో నేరగాళ్లు, హంతకులు చెలరేగిపోతున్నారని విమర్శించారు. అధికారం శాశ్వతం కాదని గుర్తెరిగి హింసాత్మక విధానాలు వీడాలని చంద్రబాబును జగన్ గట్టిగా హెచ్చరించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలతో ప్రత్యేక విచారణ జరిపించాలని జగన్ డిమాండ్ చేశారు. ఏపీలో దిగజారిన శాంతిభద్రతల పరిస్థితులపై దృష్టిపెట్టాలని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా లకు విజ్ఞప్తి చేసినట్లు ట్వీట్ లో తెలిపారు. బాధితులకు పార్టీ తరఫున అండగా నిలబడతామని, అన్ని రకాలుగా ఆదుకుంటామని పార్టీ కార్యకర్తలకు జగన్ హామీ ఇచ్చారు.

## వైసీపీ హయాంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం

-మొదటిపేజీ తరువాయి

పవన్ వంటి నేతలకే ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. ప్రజలు ఇచ్చిన మద్దతును ఓర్చుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు. రెండు పార్టీల వ్యక్తులకు అప్పీల్ చేస్తున్నా అనవసరంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని అన్నారు. చట్టం ఎవరికైనా ఒక్కటే టీడీపీ, వైసీపీ నేతలు గుర్తించాలని అన్నారు.. పార్టీల కార్యకర్తలు సంయమనం పాటించాలని చెప్పారు. జగన్ రాష్ట్రపతికి, హోంమంత్రికి రాసే లేఖలో తన బాబాయ్ హత్య కేసు, డాక్టర్ సుధాకర్ హత్యలను ప్రస్తావించాలని అన్నారు. డ్రైవర్ సుబ్రమణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన కేసు సహా వివిధ ఘటనలను కూడా ప్రస్తావించాలని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైందని విమర్శించారు. ఇప్పుడిప్పుడే పరిస్థితి మారుతోందని అన్నారు. దేనికైనా సమయం వస్తుందని అన్నింటిపైన చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చంద్రబాబు సీఎం అయ్యారంటేనే.. శాంతిభద్రతలు అదుపులో ఉన్నట్లు అని చెప్పారు. గతంలో దిశా యాప్‌ను మగవాళ్లతోనూ డౌన్‌లోడ్ చేయించారని గుర్తుచేశారు. అత్యాచార ఘటనల నియంత్రణకు పోలీసు, విద్యాశాఖలతో స్పెషల్ డ్రైవ్ చేపడతామని అన్నారు. గతంలో నేరస్తుడు దొరికినప్పుడు వేలిముద్రలు తీసుకుని అతను ఎన్ని కేసుల్లో నిందితుడిగా ఉన్నారో ఆరా తీసేవారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## ఉద్యోగ కల్పనే లక్ష్యంగా..

-మొదటిపేజీ తరువాయి

చేస్తారు. ఒక్కొక్కరికి రూ.50వేల విలువైన వంట పాత్రలు, స్టూల్, ఇతర పరికరాలతో ఎగ్ కార్ట్ (తోపుడు బండి)ను అందిస్తారు. ఒక్కో బండివల్ల ముగ్గరికి ప్రయోజనం కలుగుతుందని, తద్వారా మొత్తం 7200 మంది లాభపడతారని చెప్పారు. ఈ ఎగ్‌కార్ట్‌లకు రూ.13 కోట్లు అందించేందుకు ఎన్ఈసీసీ ఛైర్‌పర్సన్ అనూరాధ జే దేశాయ్ ఆమోదం తెలిపినట్లు ఆంధ్రప్రదేశ్ పౌల్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధులు వెల్లడించారు. రాష్ట్ర విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ను కలిసి వీరంతా ఈ విషయాన్ని తెలిపారు. అలాగే సమస్యలను కూడా ప్రస్తావించగా, వాటిని పరిష్కరిస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు. మంత్రిని కలిసినవారిలో కేవీ సుబ్బారావు, పడాల సుబ్బారెడ్డి, చిట్టూరి సురేశ్‌రాయుడు, పి.ప్రణీత్, వి.రమేశ్ బాబు తదితరులున్నారు.

## కిడ్నీస్... ఫర్ సేల్....

**గుంటూరు :** గుంటూరు కిడ్నీ రాకెట్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కిడ్నీలా.. ఇడ్లీలా? 30 రూపాయలకు ప్లేట్ ఇడ్లీ అన్నంత ఈజీగా 30లక్షలకు ఓ కిడ్నీ అంటూ దందా చేస్తున్నారు కేటుగాళ్లు. సామాన్యుల కష్టాలను క్యాష్ చేసుకుంటున్నారు. బాధితులను నిందితులుగా చేస్తోన్న నయవంచన ఇప్పుడు మరో లెవల్. ఏపీలో సంచలనం రేపిన కిడ్నీ రాకెట్ కేసుతో సంబంధం ఉన్న నిందితులను అరెస్ట్ చేశారు పోలీసులు. మిగతా వారి కూడా వీలైనంత త్వరగా పట్టుకుంటామని చెప్పారు పోలీస్ అధికారులు గుంటూరు జిల్లాలో కలకలం రేపిన కిడ్నీ రాకెట్ కేసులో కీలక పురోగతి సాధించారు పోలీసులు. బాధితుల ఫిర్యాదు మేరకు కిడ్నీ మార్పిడి రాకెట్‌పై గుంటూరు పోలీసులు విస్తృతంగా విచారణ చేపట్టారు. ఐపీసీ సెక్షన్‌లు 370, 470, 465, 466, 468, 471, 120(బి)తోపాటు మానవ అవయవాల మార్పిడి చట్టంలోని సెక్షన్ 18, 19, 20 కింద కేసు నమోదు చేశారు. మరో ముగ్గురి కోసం గాలిస్తు?న్నట్లు పోలీసులు చెప్పారు. మరోవైపు ఈ రాకెట్‌ను సీరియస్‌గా తీసుకున్న హోంమంత్రి వి అనిత గుంటూరు ఎస్పీ, విజయవాడ పోలీసు కమిషనర్‌తో పాటు గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి సమగ్ర విచారణ జరిపి అందులో ప్రమేయం ఉ్న వారందరినీ పట్టుకోవాలని ఆదేశించారు.నిందితులు ఇద్దరిని అరెస్టు చేసిన గుంటూరు నగరంపాలెం పోలీసులు.. విచారణ అనంతరం న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ఇటు కలెక్టర్ అటు ఇసుక మాఫియా




## జరుగుమల్లిలో ఇసుక ట్రాక్టర్‌ని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించిన వీఆర్‌వో

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జులై 18)

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని చేపట్టిన చర్యలను బేఖాతర్ చేస్తూ కొండపి నియోజకవర్గంలో ఇసుకాసురులు బరి తెగించి ఇసుక అక్రమ రవాణా చెలామణి చేస్తున్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ప్రభుత్వ జరుగుమల్లి మండలం చతుకుపాడులోని ఇసుక డంప్ నుంచి ప్రభుత్వం నిర్ణయించిన ధర మేరకు తీసుకు వెళ్ళాలి. (తరువాయి 4లో...)

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## కలెక్టర్ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 18)

ప్రజలకు నిత్యం అందుబాటులో వుండి, ప్రజలు సంతృప్తి చెందేలా మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా గ్రామ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఒంగోలు మండలం, యరజర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా విస్తృతంగా పర్యటించారు.



తొలుత యరజర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి, కేంద్రం నిర్వహణ తదితర వివరాలను పంచాయాతీ అధికారులను అడిగితెలుసుకున్నారు. 2022 సంవత్సరంలో ఈ కేంద్రం ఏర్పాటు కావడం జరిగిందని, గ్రామంలోని నివాస ప్రాంతాల నుంచి చెత్తను సేకరించి తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి వర్మి కంపోష్టును తయారు చేయడం జరుగుతుందని, తయారైన వర్మి కంపోష్టును కిలో పది రూపాయలకు అమ్మడం జరుగుతుందని పంచాయతీ అధికారులు, కలెక్టర్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెత్త నుండి సంపద సృష్టించి గ్రామ స్థాయిలోనే ఆదాయ వనరులను సృష్టించేందుకు ఈ కేంద్రాలు ఎంతగానో తోడ్పతాయని, ఈ కేంద్రాల నిర్వహణ పటిష్టంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మొక్కను నాటారు. అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామంలోని గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సంధర్బంగా గ్రామ సచివాలయ నిర్వహణకు సంబంధించిన వివిధ విభాగాలకు సంబంధించిన రిజిష్టర్లు, సిబ్బంది అటెండెన్స్, వర్క్ ఎస్టిమేషన్ రిజిస్టర్, తనిఖీ రిజిష్టరు, జనన, మరణాల నమోదు రిజిస్టర్, నగదు నిర్వహణకు సంబంధించి రిజిస్టర్ తదితర రికార్డులను, రిజిస్టర్స్‌ను పరిశీలించారు. ఆస్తి పన్ను వసూలు చేస్తున్నారా లేదా ఖజానాకు జమ చేస్తున్నారా లేదా అని కలెక్టర్ సిబ్బందిని అడగగా, ఆస్తి పన్ను వసూలు చేస్తున్నామని, కొందరు ఆన్ లైన్ ద్వారా జమ చేస్తున్నారని, మరి కొంతమంది నగదు రూపంలో చెల్లిస్తున్నారని, వసూలైన నగదును ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఖాతాకు జమ చేస్తున్నట్లు సచివాలయ సిబ్బంది కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం వర్షాలు సీజన్ ప్రారంభమైనందున తాగునీరు కలుషితమై జ్వరాలు, అతిసార తదితర వ్యాధులు వచ్చే అవకాశం వుందని, ప్రజలకు అందించు త్రాగునీటిని కచ్చితంగా టెస్టింగ్ చేయడంతో పాటు వాటర్ ట్యాంక్‌లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో వుండి, ప్రజలు సంతృప్తి చెందేలా మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా మెరుగైన సేవలు అందించాలని, (తరువాయి 4లో...)

# ఆగష్టు 15 నుంచి అన్నా క్యాంటీన్‌లు ప్రారంభం

## రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జులై 18)



నిరుపేదలకు అతి తక్కువ ధరకే భోజనాన్ని అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆగష్టు 15వ తేదీ నుంచి అన్నా క్యాంటిన్‌లను తిరిగి ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. గురువారం రాత్రి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామాచర్ల జనార్ధన్ రావుతో కలసి ఒంగోలు లోని అన్నా క్యాంటీన్‌లను, పోతురాజు కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ నారాయణ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2019 సంవత్సరం ముందు రాష్ట్రంలో 203 అన్నా క్యాంటిన్ లను మంజూరు చేయగా, 183 పని చేయడం జరిగిందన్నారు. ఈ అన్నా క్యాంటిన్ల ద్వారా పేద ప్రజలకు కేవలం 5 రూపాయలకే నాణ్యమైన భోజనం అందించడం జరిగిందన్నారు. సుమారు 2.25 లక్షల మంది పేద ప్రజలకు ఈ అన్నా క్యాంటిన్ ల ద్వారా భోజనం ఆనాడు అందించండం జరిగిందని మంత్రి తెలిపారు. పేద వారు భోజనం చేసే ప్రదేశం మరియు పరిసరాలు శుభ్రంగా వుండేలా అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఆగష్టు 15వ తేదీ నుండి అన్నా క్యాంటిన్ లను తిరిగి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వర్షాల సీజన్ ప్రారంభమైనందున కొన్ని మునిసిపాలిటీల్లో కలుషిత నీరు వలన డెంగ్యూ, డయేరియా వంటి వ్యాధులు వస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపధ్యంలో ప్రస్తుత సీజన్ లో ఎటు వంటి వ్యాధులు ప్రభలకుండా ఉండేందుకై రాష్ట్రంలోని 106 మున్సిపాల్టీలు, 17 మున్సిఫల్ కార్పొరేషన్ల కమిషనర్లతో నేడు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 106 మున్సిపాలిటీల్లో డ్రైన్ల పూడికతీత పనులకు రూ.50 కోట్లను ప్రభుత్వం విడుదల చేసినట్లు మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. వచ్చే పది రోజుల్లో అన్ని డ్రైన్లలో వందశాతం పూడికతీత పనులు పూర్తి చేయాలని మున్సిఫల్ కమిషనర్లను ఆదేశించినట్లు తెలిపారు. మునిసిపాలిటీల్లో డ్రైన్ వాటర్ ను శుద్ది చేసేందుకు సీవరేజ్ ప్లాంట్స్ నిర్మాణానికి అవసరమగు స్థల సేకరణ నిమిత్తం 300 కోట్ల రూపాయలు అవసరమని ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, గౌరవ ముఖ్యమంత్రి గారు నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. పోతురాజు కాలువ పనులు పూర్తి చేస్తే ఒంగోలు నగరంలో సగం డ్రైనేజి సమస్య పరిష్కారం అవుతుందని స్థానిక శాసన సభ్యులు శ్రీ జనార్ధన్ రావు తెలియచేయడం జరిగిందని, అందులో భాగంగా ఈ రోజు స్థానిక శాసన సభ్యులు శ్రీ జనార్ధన్ రావు తో కలసి పోతురాజు కాలువను పరిశీలించడం (తరువాయి 4లో...)

# వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

## మీడియా సమావేశంలో

## జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈ కెవిజి సత్యనారాయణ




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ప్రకాశం, జులై 18)

వర్షాకాలంలో ప్రజలు విద్యుత్ వాడే క్రమయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల విద్యుత్ ప్రమాదాల నుండి సురక్షితులు అవుతారని, వర్షాలు, భారీ గాలులు వీస్తున్న సందర్భంగా విద్యుత్ శాఖ ఎస్ఈ కేవిజి సత్యనారాయణ జిల్లా విద్యుత్ సిబ్బందిని అప్రమత్తం చేసారు. గురువారం ఆయన తన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే 4 రోజుల పాటు సిబ్బంది ఎవరికి సెలవలు లేవన్నారు. అందరూ వారి వారి ప్రధాన కార్యాలయంలోనే ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. రైతులకు , గృహిణులకు, ప్రజలకు ఈ క్రింది సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. వర్షాలు, గాలులు ఎక్కువగా వస్తున్నప్పుడు లేదా నీటి నిలువ ఎక్కువగా ఉన్న చోట కరెంటు స్తంభాలను తాకరాదన్నారు. రైతులందరూ వారి విద్యుత్ మోటార్ల దగ్గర జాగ్రత్తగా వుండవలసిందిగా కోరారు. ముఖ్యంగా స్టార్టర్లు వాడేటప్పుడు జాగ్రత్త వహించాలని కోరారు. ప్రజలు ఎవరు వర్షం , గాలులు వచ్చే సమయంలో కరెంటు తీగల క్రింద గాని కరెంటు స్థంభాల దగ్గర గాని నిలబడి ఉండరాదన్నారు. ఎక్కడైనా కరెంటు లైన్లు తెగి పడిన ,స్తంభాలు విరిగి పడిన వెంటనే 1912 కి ఫోన్ చేసి తెలపాలని , సంబంధిత లైను మెన్ కి గాని సంబంధిత సబ్ స్టేషన్ కి గాని కింద తెలిపిన కంట్రోల్ రూమ్ కి గాని వెంటనే తెలియజేయాలని కోరారు. (తరువాయి 4లో...)

# ఘనంగా లక్కీ షాపింగ్ మాల్ ప్రారంభం

## షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన మంత్రి స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్ రావు, బీ ఎన్ విజయకుమార్

## ఒంగోలులో మెరిసిన సినీ తారలు శ్రీలీల, సంయుక్త మీనన్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)







ఒంగోలులోని కర్నూల్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీ షాపింగ్ మాల్‌ను రాష్ట్రమంత్రి బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, సినీ తారలు శ్రీలీల, సంయుక్త మీనన్‌లు గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలకు అందరికీ అందుబాటు ధరలలో నాణ్యమైన వస్త్రాలను అందించాలని కోరారు. గతంలో వివాహాది వేడుకలకు విజయవాడ, హైదరాబాద్, చెన్నై వంటి ప్రాంతాలకు జిల్లా వాసులు పోయేవారు అన్నారు. ప్రస్తుతం అటువంటి ఇబ్బందులు లేకుండా ఒంగోలులో వరుసగా షాపింగ్ మాల్ లో ఏర్పడటం శుభ పరిణామం అన్నారు. షాపింగ్ మాల్ ద్వారా 300 మందికి ఉపాధి కల్పించడం గొప్ప విషయం అన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని సంతనూతలపాడుకు చెందిన శ్రీను, రత్తయ్య, స్వామి ను విశాఖపట్నంలో షాపింగ్ మాల్ ను ప్రారంభించి (తరువాయి 4లో...)

# ఘనంగా లక్ష్మీ షాపింగ్ మాల్ ప్రారంభం






11వ షాపింగ్ మాల్ ను సొంత జిల్లాలో ఏర్పాటు చేయడం శుభ సూచకమన్నారు. అంతేకాకుండా గత ఏడాది జిల్లాలోని మార్కాపురంలో షాపింగ్ మాల్ ని ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా వ్యాపార వృత్తిలో కొనసాగుతున్న శ్రీను, రత్తయ్య, స్వామిలు అనతి కాలంలోనే 11వ బ్రాంచ్ ని ఒంగోలులో ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. మీరు వ్యాపారాలు రంగంలో మరింత అభివృద్ధి చెంది మరిన్ని బ్రాంచీలను ఏర్పాటు చేయాలని కోరారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్ విజయకుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని సంతనూతలపాడుకు చెందిన మాల్ యాజమాన్యం షాపింగ్‌మాల్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. తక్కువ ధరలకే నాణ్యమైన సరుకులు అందించి వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి చెందాలని కోరారు. మాల్ లో నియోజకవర్గంలోకి చెందిన నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఒంగోల్ నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ఒంగోలు నగరం వేగంగా అభివృద్ధి చెందుతుందని, అతి త్వరలోనే మెట్రో సిటీ నగరానికి ఒంగోలు ఎదగాలని ఆకాంక్షించారు.

**మెరిసిన సినీ తారలు :** లక్ష్మీ షాపింగ్ మాల్స్ ఓపెనింగ్ సందర్భంగా సినీ హీరోయిన్లు శ్రీ లీల, సంయుక్త మీనన్‌లు హల్ చల్ సృష్టించారు. ఈ సందర్భంగా తమ ఇష్టమైన హీరోయిన్లను చూసేందుకు ప్రజలు ఎగబడ్డారు. తమ అభిమానులకు అభివాదం చేస్తూ అభిమానులను మరింతగా ఆకట్టుకునేందుకు సినీ హీరోయిన్లు ప్రయత్నించారు. ఈ సందర్భంగా శ్రీ లీల మాట్లాడుతూ ఒంగోలు వస్తే తన సొంత ఊరు వచ్చినట్లుగా ఉంటుందన్నారు. తన అమ్మమ్మ, తాతయ్యలది ఒంగోలేనని గుర్తు చేశారు. ఒంగోలు నగరం మరింత వేగంగా అభివృద్ధి చెందటం చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. సంయుక్త మీనన్ మాట్లాడుతూ లక్ష్మీ షాపింగ్ మాల్ తనకి విడదీయరాని బంధం ఉందన్నారు. ఒంగోలు ప్రజలను చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. తన పుట్టింటికి వచ్చినట్లుగా ప్రజల ఆదరాభిమానాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా సినీ తారలు నూతన వస్త్రాలను అలంకరిం చుకుని అభిమానులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, మాల్ యాజ మాన్యం శ్రీను, రత్తయ్య, స్వామి, తాత ప్రసాద్, మండవ మురళీకృష్ణ, షాపింగ్ మాల్ వారి కుటుంబ సభ్యులు, బంధువులు, పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు విరివిగా పాల్గొన్నారు.

# ఆగష్టు 15 నుంచి అన్నా క్యాంటీన్‌లు ప్రారంభం





జరిగిందని మంత్రి తెలిపారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి విడతల వారీగా పోతురాజు కాలువ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే దామాచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ, పేదవారు ఆకలితో వుండకూడదన్న లక్ష్యంతో అన్న క్యాంటిన్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో ఒంగోలు నగరంలోని 4 ప్రదేశాలల్లో అధికారికంగా అన్నా క్యాంటిన్ లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.



పోతురాజు కాలువ సమస్యను పురపాలక శాఖ మంత్రికి దృష్టికి తీసుకెళ్లి, ఈ రోజు స్వయంగా మంత్రికి పోతురాజు కాలువను చూపించడం జరిగిందని తెలిపారు. మంత్రి వెంట ఒంగోలు మున్సిపల్ కమీషనర్ జస్వంత్ రావు, కార్పొరేటర్లు, మునిసిపల్ శాఖ అధికారులు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ,టిడిపి నాయకులు కొటారి నాగేశ్వరరావు, బండారు మదన్, 21వ డివిజన్ అధ్యక్షులు బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# జరిమానా భరించడం కంటే హెల్మెట్ ధరించడం మేలు

## జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)**

జరిమానా భరించడం కంటే హెల్మెట్ ధరించడం మేలని, సమాజంలో బాధ్యత కలిగిన వ్యక్తిగా ప్రవర్తించాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి అన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి ఆదేశాల ప్రకారం ఈరోజు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించడం అనే అంశం మీద జరిగిన అవగాహన ర్యాలీ ప్రారంభిస్తూ న్యాయమూర్తి మాట్లాడారు ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల న్యాయ సేవ అధికారి కమిటీల్లోను , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని సమాజంలో ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, తద్వారా రాబోయే ప్రమాదాలను నివారించవచ్చున్నారు. అలసత్వంతో కూడిన వాహన ప్రయాణం వలన ఒక్కొక్కసారి ప్రాణాపాయం కూడా సంభవించవచ్చున్నారు. వీటిని నివారించడానికి ప్రతి ఒక్కరూ వాహనంలో వెనక కూర్చున్న వారితో పాటు హెల్మెట్ ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తి డి.అమ్మన్నరాజా, పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ నరసింహ రాజు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్యాంబాబు, సీనియర్ సివిల్ న్యాయమూర్తులు, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు, అడిషనల్ ఎస్పీలు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, న్యాయవాదులు, ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాల విద్యార్థులు, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదానానికి పేదలు ముందుకు రావాలి

## ఎస్ఐ బాబురావు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)**

అన్ని దానాల్లో కల్లా అన్నదానం మిన్న అని ఎస్ఐ బాబురావు అన్నారు. పేదోళ్ల పొట్ట నింపిన అన్న క్యాంటీన్లకు కూటమి ప్రభుత్వం రాగానే మళ్లీ మహర్దశ వస్తోంది. గత వైకాపా సర్కార్ కక్షపూరితంగా మూసివేయగా వాటిని పునర్ ప్రారంభించేందుకు కొత్త ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పనులు చేస్తోంది. ఆగస్టు 15 నాటికల్లా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తామని ప్రకటించింది. ఒంగోలులో ఎమ్మెల్యేల దామచర్ల జనార్ధన్, దాతల సహకారంతో పేదవాడికి పొట్ట నింపుతున్నారు. దాత అయిన ఎస్ఐ బాబురావు పేదవాడి ఆకలి తీర్చేందుకు నేను ఉన్నాను అంటూ ముందుకు వచ్చి తన వంతు సహాయం చేసి ఒంగోలు నాలుగు క్యాంటీన్‌లలో పేదవారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ బాబురావుని పలువురు దాతలు, కొంతమంది శాలువా కప్పి సత్కరించారు. ఎస్ఐ బాబురావు మాట్లాడుతూ తనలాగే దాతలు ముందుకు వచ్చి తన వంతు సహాయం చేసి పేదవారికి ఆకలి తీర్చేందుకు కృషి చేయాలని కొనియాడారు.

# వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

తడి చేతులతో గృహోపకరణాలను వాడరాదని కోరారు. గృహిణులు అందరూ తడి బట్టలను ముఖ్యంగా సిల్క్ వస్తువులు జి వైర్ మీద వేయకుండా ఉండాలని అభ్యర్థించారు. భారీ వర్షాల కారణంగా ఏర్పడు ఎటువంటి విద్యుత్ సమస్యల పైన మీ దగ్గరలోని సబ్ స్టేషన్ కు గాని కంట్రోల్ రూమ్ 1912కి గాని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్, కె వి జి సత్యనారాయణ తెలియజేయాలని సూచించారు. ఈ మధ్య కాలంలో జిల్లాలో ట్రాన్స్ఫార్మర్స్ చోరీ ఎక్కువగా ఉందన్నారు. ట్రాన్స్ఫార్మర్స్ చోరీ చట్టరీత్యా నేరమన్నారు. వాటిని అరికట్టడానికి విద్యుత్ శాఖ వారు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా విజిలెన్సు సి.ఐతో ఒక ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి రాత్రిళు గస్తీ నిర్వహిస్తున్నామన్నారు. రైతులు, విద్యుత్ వినియోగదారులు కూడా విద్యుత్ శాఖకి సహకరించాలన్నారు. ట్రాన్స్ఫార్మర్ రక్షణ బాధ్యత విద్యుత్‌శాఖ తోపాటు రైతులు, విద్యుత్ వినియోగదారులకు కూడా ఉందని పేర్కొన్నారు. త్వరలోనే ఎస్పీని కలిసి ఫిర్యాదు కూడా ఇవ్వబోతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం నుంచి మంచి నీటి నిల్వలు చేసే యెన్ఎస్ క్యానల్స్ అన్నిటికి అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేస్తామని స్పష్టం చేశారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి






రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజలకు పారదర్శకంగా అందేలా సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామంలోని వాటర్ ఓవర్ హెడ్ ట్యాంక్ ను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు సంబంధించిన వివరాల రిజిస్టర్స్ ను ఆన్ లైన్ నమోదు వివరాలను పరిశీలించారు. పిల్లల బరువు కు సంబంధించి వివరాలు రిజిస్టర్స్ లో సక్రమంగా నమోదు చేయకపోవడం పట్ల జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ రిజిస్టర్స్ నిర్వహణ కచ్చితంగా వుండాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి, భోజనాన్ని తిని రుచి చూశారు. పిల్లలకు పెట్టే భోజనం నాణ్యతతో వుండటంతో పాటు ప్రభుత్వం నిర్ధేశించిన విధంగా మెనూను కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వ పరంగా అందచేస్తున్న స్కూల్ యూనిఫాం, బూట్లు, పాఠ్యపుస్తకాలు ఇచ్చారా లేదా అని కలెక్టర్, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు ఆన్ లైన్ నమోదు విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఈ సంధర్భంగా ఉపాధ్యాలను ఆదేశించారు. కలెక్టర్ వెంట గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి, డిపిఓ ఉషారాణి, ఈఓఆర్డి రమణమ్మ, తహాశీల్దార్ సుజన కుమార్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇటు కలెక్టర్ అటు ఇసుక మాఫియా




ఇసుక డంప్ ఒకటే కావడంతో రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీన్ని ఆసరాగా చేసుకుని జరుగుమల్లి కేంద్రంగా చేసుకుని పాలేరు నదీ పరీవాహక ప్రాంతం నుంచి అక్రమంగా బరి తెగించి ట్రాక్టర్‌ల ద్వారా ఇసుక తరలింపు చేస్తున్నారు. గురువారం జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా కొండపి నియోజకవర్గం జార్లపాలెం ప్రాంతంలో పర్యటిస్తున్నా జరుగుమల్లి మండలం లో ఇసుక అక్రమ రవాణాదారులు బరితెగించి తరలిస్తున్నారు. ఇసుక ట్రాక్టర్ ద్వారా తరలిస్తుండగా గ్రామ రెవెన్యూ అధికారి లక్ష్మీ పట్టుకుని జరుగుమల్లి పోలీస్ స్టేషన్‌లో అప్పగించి కేసు నమోదు చేశారు.

# జగనన్న కాలానీలలో జరిగిన అవినీతిపై త్వరలో విచారణ జరిపిస్తాం

## నియోజకవర్గంలో ఇసుకను దోచుకున్న వైసీపీ నాయకులను, కాంట్రాక్టర్లను వదిలిపెట్టే సమస్యే లేదు

## టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 18)**

యర్రగొండపాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గంలో జగనన్న కాలానీల పేరిట భూముల యజమానులు, కాంట్రాక్టర్లకు తప్ప ప్రజలకు న్యాయం జరిగిందేమి లేదని, వైసీపీ నాయకులు వారి జేబులు నింపుకున్నారని, లబ్ధిదారులకు కాకుండా వేరే వాళ్లకు ఇళ్ల స్థలాలను అప్పాజెప్పారని తెలిపారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వంలో ఇసుకను దోచుకున్న వైసీపీ నాయకులను జిల్లా అధికార యంత్రాంగం నుండి కఠిన చర్యలు తీసుకునేలా కోరామని తెలిపారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉచిత ఇసుకను ఇస్తుంటే వైసీపీ ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలు, దోపిడీలపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్వేతపత్రాలను విడుదల చేయడం జరుగుతుంది. వైసీపీ పాలకులు ఏ విధంగా అక్రమాలు, దందాలు చేశారో, ఏంత దోచుకున్నారో ఆధారాలతో సహా శ్వేతపత్రాల ద్వారా బయటపెడుతున్నామన్నారు. చిత్తూరులో 782 ఎకరాలు, ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ.101 కోట్ల ఆస్తి కాజేసేందుకు యత్నించారు. వీటిపై విచారణ చేపట్టాం, 13,800 ఎకరాల ఆవ భూములను వైసీపీ నేతలకు ధారాదత్తం చేశారు. తక్కువ ధరకు 40 వేల ఎకరాలు కొన్నారు. అధికారులను బెదిరించి భూములకు పట్టాలు తెచ్చుకునేవారు. వాటిలో భవనాలు కట్టుకున్నారన్నారు. ఈ మీడియా సమావేశంలో యర్రగొండపాలెం మండల టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎంపి మాగుంటకు వినతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)
2021 - 21 సంత్సరాలలో ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భ ంగా కేంద్ర ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వానికి ఇచ్చిన హామీలు - ఇతర డిమాండ్స్‌పై ఏపీ రైతు సంఘాల సమన్వయ సమితి నాయకులుఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. 2020-21 రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వానికి వ్రాత పూర్వకమైన హామీలు ఇచ్చింది. ఆ హామీ ఇంతవరకు అమలుకు తగిన చర్యలు తీసుకోలేదు. ఆనాటి హామీలతో పాటు దిగువ పేర్కొన్న అంశాలపై పార్లమెంటులో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోగలరని ఆశిస్తున్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం మీరు ప్రత్యేక శ్రద్ధ తీసుకోగ లరని విశ్వసిస్తున్నారు. అన్ని పంటలకు సి2ం50% ప్రకారం మద్దతు ధరల చట్టం చేసి అమలుకు హామీ ఇవ్వాలని కోరారు. రైతులు, వ్యవసాయ కార్మికులకు ఒకసారి రుణ విముక్తి కలిగించాలి, వ్యవసాయ ఆత్మహత్యలు లేకుండా చేయాలన్నారు. 7స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి, విద్యుత్ ప్రైవేటీకరణ చట్టం రద్దు చేయాలన్నారు. సమగ్ర భీమా పథకం అన్ని పంటలకు, పశు పోషణ సంబంధిత ప్రభుత్వ రంగం పరిధిలోనే వర్తింపు చేయాలి. రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూలమైన ప్రధాన మంత్రి పంటల భీమా యోజన పథకం రద్దు చేయాలన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులకు అందరికి ఫించన్లు ప్రతి నెల రూ.10 వేలు ఇవ్వాలన్నారు. రైతు అనుకూలమైన భూ సేకరణ చట్టం 2013ను అమలు చేయాలి, ప్రతి సంవత్సరం పెరిగే భూమి ధరల కనుగుణంగా అమలు చేయాలని, ప్రాజెక్టులకు, ప్రభుత్వ, ప్రైవేటు అవసరాలకు, బలవంతపు భూసమీకరణకు భూమి కోల్పోయిన వారికి, యితర విధంగా నష్టపోయిన వారికి పునరావాసం కల్పించి, వారికి న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, వాణిజ్య రంగాలలో బహుళజాతి, కార్పొరేట్ రంగాలకు అవకాశం కల్పించరాదన్నారు. వ్యవసాయ సంబంధిత ఉపకరణాలైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, విద్యుత్ శక్తి, వ్యవసాయం, పెట్రోలు ఉత్పత్తులు, ట్రాక్టర్లు సంబంధిత వాహనాలు పై జిఎస్టీ రద్దు చేయాలన్నారు. రాజ్యాంగం ప్రకారం బలమైన కేంద్రం, బలమైన రాష్ట్రాలు ఉండాలంటే రాష్ట్రాలకు కూడా పన్ను విధించే హక్కును, సమాఖ్య విధానం ప్రకారం కల్పిం చాలంటే జిఎస్టి చట్టాన్ని తదనుకూలంగా మార్పు చేయాల న్నారు. వ్యవసాయ రంగానికి జి.డి.పి. వాటాతో ప్రత్యేక కేంద్ర బడ్జెట్ను ప్రవేశ పెట్టాలన్నారు. అడవి జంతువులు, క్రూర జంతువుల వలన ప్రాణాలు కోల్పోయిన వారికి ఒక కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి. అలాగే పంటకు నష్టపోయిన రైతులకు సంబంధిత నష్ట పరిహారం ఇవ్వాలి. వీటికి సంబంధించి ఒక శాశ్వతమైన, పటిష్టమైన పరిష్కారం కోసం చట్టం తీసుకురావాలన్నారు. చారిత్రకమైన రైతాంగ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన రైతులకు, లఖింపూర్ ఖేరీ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన రైతుల కుటుంబాలకు న్యాయమైన నష్టపరిహారం అందించాలన్నారు. రైతు ఉద్యమ పోరాటంలో రైతుల పై పెట్టిన కేసులన్నీ కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. సింఘు, టికీ బోర్డర్లో చనిపోయిన 736 మంది రైతులకు జ్ఞాపకార్థం ఒక స్మారక నిర్మాణాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కలిసిన వారిలో చుండూరి రంగారావు ప్రకాశం జిల్లా సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్, కె.వీరారెడ్డి, మారెళ్ళ శేష సాయి, నాగరాజు, షేక్ మాబు, హనుమంతరావు తదితరులు కలిశారు.

## ఘనంగా మొహర్రం ముగింపు రోజు సాంప్రదాయకంగా షహదత్ పండగ



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జులై 18)
మండలంలోని పుట్టుపల్లి గ్రామంలో గురువారం మొహర్రం ముగింపు రోజును (షహదత్) ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక చదివింపులు అనంతరం బాణసంచా, తప్పెట్లతో పీర్లచావిడి నుండి పీర్లను గ్రామంలో ఊరేగింపు చేశారు. గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో బిఖారీ సాహెబ్, ఖాజావలి, వలాంసా బ్రదర్స్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కందులను పరామర్శించిన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, జులై 18)
ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి గురువారం ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## ఎంబీబీఎస్ ఫీజులపై మాట మార్చడం సరికాదు

### వెంటనే 107, 108 జీఓలను రద్దు చేయాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)
గత ఏడాది నుంచి ప్రారంభమైన 5 ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 107, 108 జీవోలు రద్దు చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేసి, పాత ఫీజు విధానాన్ని కొనసాగించాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కోరింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రారంభించిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 5కళాశాలలకు గత విద్యాసంవత్సరం ఎన్ఎంసి అనుమతులు ఇచ్చిందన్నారు. వైసిపి ప్రభుత్వం ఎన్నడు లేని విధంగా మూడు భాగాలుగా ఫీజును నిర్ణయించిందని తెలిపారు. వాటిలో బి కేటగిరి (సెల్ఫ్ ఫైనాన్స్) రూ.12లక్షలు, సి కేటగిరి (ఎన్నారై) రూ. 20లక్షలుగా ఖరారు చేసారని అన్నారు. ఈ విధానంపైన అనేక విమర్శలు వచ్చిన, విద్యార్థులు పలు రూపాల్లో విన్నవించిన గత ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించి పెడచెవిన పెట్టిందన్నారు. జీఓలను రద్దు చేయాలంటూ ప్రతిపక్షంలో ఉన్న టిడిపి, జనసేన నాయకులు తీవ్రంగా స్పందించారని తెలిపారు. యువగళం యాత్రలో నేటి విద్యాశాఖ మంత్రి లోకేష్ తెలుగదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే జిఓలను రద్దు చేసే భాద్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. ఇన్ని ప్రగల్భాలు పలికిన నాయకులు తీరా అధికారంలోకి వచ్చాక గత ఫీజుల పద్ధతినే యధావిధిగా కొనసాగిస్తాం అంటూ హైకోర్టులో స్పష్టం చేయడం అంటే విద్యార్థులను మోసగించడమే అని అన్నారు. దీని వలన పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని వాపోయారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై పున:ఆలోచన చేయాలని కోరారు. ఇచ్చిన హామీకి అనుగుణంగా 107, 108 రద్దు చేయాలని, ప్రతిభగల పేద విద్యార్థులకు కొత్త వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్లను కేటాయించాలని కోరారు.

## ఎస్పీని కలిసిన టీడీపీ నాయకులు పోతినేని



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)
ప్రకాశం జిల్లా ఎస్పీగా నూతన బాధ్యతలు చేపట్టిన ఏఆర్ దామోదర్‌ను ఎస్పీ కార్యాలయంలో మద్దిపాడు మండల టీడీపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్) కలిసి శు భాకాంక్షలు తెలిపారు.




## సగర్వంగా జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయండి

### గునుకుల కిషోర్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 18)
జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయం, గోమతి నగర్ నందు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నాలుగో విడుదల కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రియశీలక సభ్యత్వం స్టార్ట్ చేసిన మొదట్లో గుండెల పై జనసేన పార్టీ ఐడి వేసుకోవడానికి ఎంత గర్వంగా భావించామో, ఈ రోజు పార్టీ గెలిచిన తర్వాత క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయడానికి అంతే గర్వంగా భావిస్తున్నామన్నారు. నూటికి నూరు శాతం గెలిచిన తర్వాత అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అప్పుజెప్పిన బాధ్యతను జనసేన నాయకులు, వీర మహిళలు జనసైనికులు బాధ్యతగా,ముందుకు తీసుకుపోండి. గడిచిన సంవత్సర కాలంలో జనసేన పార్టీకి వచ్చిన ఆదరాభిమానాలు మరువలేనివన్నారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఎప్పుడెప్పుడు అని అడిగిన ప్రతి ఒక్కరిని సభ్యత్వంలో కలుపుకుంటూ అత్యధిక జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదులను చేయండి. జాతీయ మీడియా ప్రతినిధి నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ ఆధ్వర్యంలో గత సంవత్సరం 9500ఉన్న సభ్యత్వాన్ని 50 వేలు దాకా తీసుకెళ్లేందుకు మేమంతా కృషి చేస్తామన్నారు. క్రియాశీలక ప్రారంభించినప్పటి నుంచి దాదాపు 344 మందికి ఐదు లక్షలొప్పున చొప్పున 18 కోట్లు ప్రమాద బీమా ఇప్పటి వరకూ అందించడం జరిగింది. ఇంకా 90 మందికి ఇవ్వాల్సి ఉంది. ఈ నెల 18 నుంచి 28 దాకా ప్రతిష్టాత్మకంగా ఒక మహా యజ్ఞం లాగా ఈ క్రియాశీలక సభ్యత్వాన్ని నమోదు చేయండన్నారు. ఈ సభ్యత్వానికి ఒక ఫోటో, ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు,వాలంటీర్లకు అందిస్తే ఐడి కార్డుతో పాటు క్రియాశీలక సభ్యత్వ కిట్ జిల్లా కార్యాలయంలో అందజేయబడుతుందన్నారు. ఈ సభ్యత్వం తీసుకున్న వారికి జనసేన మద్దతు దారులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు హాస్పిటలైజేషన్ 50 వేల రూపాయలు అలాగే ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ లభించడమే కాకుండా జనసేన పార్టీ కమిటీలలో ప్రిఫరెన్స్ ఇవ్వబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యాలయ ఇన్చార్జి జమీర్, జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, గునుకుల కిషోర్, శ్రీరామ్, కృష్ణారెడ్డి, రవి, నాగరత్నం యాదవ్, రాము, శేఖర్ రెడ్డి ఇతర సిటీ కోర్ పార్టీ కమిటీ కోర్ కమిటీ సభ్యులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## నాలుగోరోజుకు చేరుకున్న ఏపీ పీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ దీక్షలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 18)
పొదిలి డిపోలో యాజమాన్య అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక కక్ష సాధింపు చర్యలకు నిరసనగా ఏపీ పీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ తలపెట్టిన నాలుగో రోజు నిరాహార దీక్షలు ఎస్ కే భాష ఆధ్వర్యంలో నిరాహార దీక్షకు ఎస్ కె చాంద్ భాష ఈ.నెం. 627075 డ్రైవర్, ఎం చిన్నయ్య ఈ.నెం.627489 డ్రైవర్‌లను రిటైర్డ్ కండక్టర్ వెంకటేశ్వర్లు, సీనియర్ కండక్టర్ కొండయ్యలు పూలమాలవేసి దీక్ష శిబిరంలో నిరాహార దీక్షలో కూర్చోబెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ డిపోలో మూడేళ్ల నుంచి చార్జు వేయకుండా అధికారులు, కండక్టర్లను, డ్రైవర్లను ఇబ్బందులను గురిచేస్తూ అశాంతి వాతావరణాన్ని డిపోలో కలుగ చేస్తున్నారన్నారు. ఎక్సెస్ పేరుపై కనిగిరి డిపోకు రిలీవింగ్ పై పంపిన డ్రైవర్లను వెంటనే మాతృ డిపో కి తెప్పించి లీవ్ పొజిషన్ కల్పించాలి. సకాలంలో ఉద్యోగులకు వార్షిక ఇంక్రిమెంట్లు కలిపేలా చర్యలు తీసుకోవాలి. డిస్పాచ్ మెకానిక్ కృష్ణ డ్రైవర్లపై పక్షపాత వైఖరిని అవలంభిస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకొని వెంటనే డిస్పాచ్ మెకానిక్‌ను వెంటనే మార్చాలని తెలిపారు. అహర్నిషలు శ్రమ పడుతూ సంస్థకు ఆర్థిక వనరులు సమకూరుస్తున్న ఉద్యోగులను నిబంధనకు విరుద్ధంగా చిన్న చిన్న పొరపాటులకు 1/2019 సర్కులర్‌ను అమలు చేయకుండా డిఎం ఇష్ట ప్రకారం పనిష్మెంట్ ఇస్తూ అయినవారికి ఆకులో కానీ వారికి కంచంలో అన్న చందంలో పనిష్మెంట్లు ఇస్తూ ఇంక్రిమెంట్లు నిలుపుదల చేస్తూ ఆర్థిక నష్టం కల్పిస్తున్నారు. కానీ అక్రమ మాస్టర్లు ఇచ్చి సంస్థకు ఆర్థిక నష్టం కల్పిస్తున్న ఎస్ టిఐపై ఎటువంటి చర్యలు లేవు. ఏ యం టి కార్యాలయంలో హెయిర్ బస్‌లకు సంబంధించిన ఎస్సార్లు పోతే ఇప్పటివరకు అధికారులు స్పందించలేదన్నారు. పై విషయాలపై ఆర్ఎం దృష్టికి తీసుకెళ్లిన సూపర్వైజర్లపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. మా సమస్యలు పరిష్కరించేంత వరకు ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని తెలిపారు.

## గంజాయి, డ్రగ్స్ విషయంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

### ఎస్పీని కలిసిన బీజేపీ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు శివారెడ్డి, రాయపాటి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)
నూతనంగా జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఏ ఆర్ దామోదర్‌ను బిజెపి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు పీవీ శివారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రాయపాటి అజయ్ కుమార్‌లు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ విషయంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి యువత, విద్యార్థుల మంచి భవిష్యత్తుకు మార్గదర్శకత్వం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాకు సుపరిచితుడు కావడం, జిల్లా సమస్యల పట్ల మంచి అవగాహన కలిగి ఉండటం వలన ప్రజల సమస్యలను త్వరితిగతిన పరిష్కరించగలరని, ఈ జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చగలిగే శక్తి సామర్థ్యాలు ఎస్పీకి ఉన్నాయని తెలియజేశారు. ఎన్డీఏ (టిడిపి, బిజెపి, జనసేన పార్టీల) కూటమి ప్రభుత్వంలో భాగంగా భారతీయ జనతా పార్టీ ప్రతినిధులుగా ఎస్పీకి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు.




## విజయసాయిరెడ్డి వ్యాఖ్యలపై జర్నలిస్ట్ సంఘాల ఖండన



### తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 18)
మీడియా ప్రతినిధులు, మీడియా సంస్థలపై రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ యర్రగొండపాలెం జర్నలిస్టు మిత్రులు ఎమ్మార్వో సోమ్లా నాయక్‌కు వినతి పత్రం అందించారు. “ది ప్రెస్ క్లబ్ ఎర్రగొండపాలెం అధ్యక్షుడు కాకర్ల కోటయ్య మాట్లాడుతూ దేవాదాయశాఖ కమిషనర్ శాంతి పై భర్త మోహన్ చేసిన ఫిర్యాదు పై మీడియా సంస్థలు న్యూస్ ప్రచారం చేయడంపై ఎంపీ విజయసాయిరెడ్డి ప్రెస్ మీట్‌లో అన్ పార్లమెంట్ పదజాలంతో మీడియా ప్రతినిధులతో పాటు మీడియా సంస్థలను దూషించడంపై ప్రజా సంఘాలు జర్నలిస్టులు ఖండిస్తున్నారన్నారు. గౌరవ సలహా దారుడు సర్దార్ మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేట్‌గా ఉండే మీడియా పైన అగౌరవపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన విజయసాయిరెడ్డి పై ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. అలాగే శాంతి భర్త విసిరిన సవాలను సుమోటాగా స్వీకరించి నిరూపించుకోవాలి తప్ప తను ఒక రాజ్యసభ సభ్యుడు అని మర్చిపోయి మీడియా ప్రతినిధులు సంస్థలపై ఇష్టానుసారంగా వ్యవహరించడం సమంజసం కాదని విశ్లేషకులు మండిపడుతున్నారు. గతంలో కూడా వైసీపీ పార్టీలో ప్రజా ప్రతినిధులు వీధి రౌడీల అసభ్యకరమైన పదజాలంతో దూషించడంపై ప్రజలు అసహనం చెంది పార్టీ మనుగడ కోల్పోయే విధంగా తీర్పు ఇచ్చినా కూడా ఇంకా నాయకులకు బుద్ధి రాలేదన్నారు. విజయసాయిరెడ్డి పై సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేసి తగిన చర్యలు చేపట్టాలని యర్రగొండపాలెం జర్నలిస్టులు ఎమ్మార్వో సోమ్లా నాయక్‌కు వినతి పత్రం ద్వారా డిమాండ్ చేశారు.

## కార్మికుల సంఘటిత పోరాటాలు పెంచాలి

### సిఐటియు జిల్లా నాయకత్వ శిక్షణా తరగతుల్లో సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు ఏవీ నాగేశ్వరరావు పిలుపు




(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 18)
పొదిలి పట్టణం కాటూరివారి పాలెం కళ్యాణ మండపంలో జరుగుతున్న సిఐటియు ప్రకాశం జిల్లా శిక్షణా తరగతులకు రెండో రోజు డీకేఎం రఫీ ఫిన్సిఫల్‌గా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర



అధ్యక్షుడు ఏవీ నాగేశ్వరరావు మాట్లాడుతూ మోదీ మూడోసారి అధికారంలోకి వచ్చి సంస్కరణలు వేగవంతంగా అమలు చేస్తామని అంటున్నారని, కార్మికులను ఐక్యం చేసి , పోరాటాలు నిర్మించడం ద్వారా తిప్పికొట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. ఇప్పటికే అమలు చేస్తున్న నయా ఉదార వాధ సంస్కరణల ఫలితంగా కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, 29 రకాల కార్మిక చట్టాల రద్దు వలన బ్రిటిష్ పాలన నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులైన 8 గంటల పని, పీఎఫ్, ఈఎస్ఐ, పింఛన్ విధానం , సమ్మె హక్కు , పారిశ్రామిక వివాదాల చట్టం తదితర అంశాలను తొలగించడం తో కార్మకులు తీవ్రంగా నష్ట పోతారని , ప్రభుత్వ రంగ సంస్థలలో కాంట్రాక్ట్ , అవుట్ సోర్సింగ్ , గౌరవ వేతనం పేర్లుతో తక్కువ వేతనాలు ఇవ్వడం , ఉద్యోగ , కార్మికులను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణల వలనే తీసుకువచ్చి అమలు చేస్తున్నారని విమర్శించారు. విశాఖ ఉక్కు ప్రవేటికరణ గురించి మోదీ నోరు విప్పాలని, ప్రవేటికరణ, ప్రపంచీకరణ వలన రైతులకు మద్దత్తు ధర రావడం లేదని , జీఎస్టీ పన్నులు, నిత్యావసర సరుకులు, గ్యాస్ ధరలు పెంచడం వలన కార్మికులకు నిజ వేతనాలు రావడం లేదని ఈ ఉదార విధానాల వలన కార్మిక , రైతు , ఉద్యోగ, వ్యవసాయ కార్మికులు అప్పులు ఆవుతున్నారని , ప్రజా వ్యతిరేక విదానాలపై ఐక్య పోరాటాలు పెంచాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మోదీ ప్రభుత్వం వచ్చిన 10 సంవత్సరాలలో అసమానతలు బాగా పెరిగాయని, కార్పొరేట్ శక్తులకు 16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చి , కార్మిక , కర్షకులపై భారాలు వేశారని విమర్శించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి యం.రమేష్ మాట్లాడుతూ నూతనంగా వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం చిరు ఉద్యోగులైన మధ్యాహ్న భోజనం, మున్సిపల్, ఆశా, పంచాయితీ , అంగన్ వాడీలపై తొలగిస్తామని, రాజీనామాలు చేయాలని నాయకులు వేధింపులు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని, ఈ వేధింపులు అపకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందుల



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, జులై 18)
నెహ్రూ బజార్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించిన గోడ పత్రికను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గురువారం ఆయన నివాస గృహంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాయి సర్వస్వం మాసపత్రిక ఎడిటర్ షేక్ కరీం, తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి... ప్రాణాలు కాపాడుకోండి

### అవగాహన ర్యాలీలో జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష











(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 18)
హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండని జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష వాహనదారులకు సూచించారు. ప్రకాశం జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల పై గురువారం పొదిలిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పొదిలి కోర్టు దగ్గర నుంచి విశ్వనాథపురం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష పాల్గొని మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు నివారించండి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహన ప్రయాణం చేయాలని జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు ఇయర్ ఫోన్స్ వంటివి వాడకుండా ప్రమాదాలు నివారించాలన్నారు. ఈ అవగాహన ర్యాలీలో పాల్గొని పట్టణ ప్రజలు ఉద్దేశించి సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై జి.కోటయ్య, పోలీసు సిబ్బంది, బార్ అండ్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెంగళూరు సెంట్రల్ ఎంపీ పిసి మోహన్‌ను కలిసిన ఎంపీటీసీ ఆకుపాటి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 18)
బెంగళూరు సెంట్రల్ ఎంపీ పి.సి మోహన్ వరుసగా నాలుగోసారి ఎంపీగా ఎన్నికైన్నందున వారిని మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి శాలువా పూలమాలతో టీడీపీ యువ నాయకులు, పాముదు పట్టణ రెండో ప్రదేశిక ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ కలిశారు. ఎంపీ పి.సి మోహన్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో కాపు బలిజ నేతలతో ఉన్న పరిచయాలు గురించి చెప్పుకొచ్చారు. బలిజ అభ్యున్నతకు తనదైన శైలిలో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి వెంట సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రకాశం జిల్లా చైర్మన్ గాడి మహేంద్ర, జెఏసి కన్వీనర్ ధన శేఖర్, పెంచికల కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలకు తాగునీరు అందించే విషయంలో శ్రద్ధ వహించాలి

### కలెక్టర్ తమీమ్ అన్సారియా







(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 18)
ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, కొండపి మండల కేంద్రంలో వున్న గ్రామీణ రక్షిత మంచినీటి పథకాన్ని పరిశీలించారు. 40 కోట్ల రూపాయలతో ఈ త్రాగునీటి పథకంను చేపట్టడమైనదని, కొండపి మండల కేంద్రంతో పాటు 27అవాస గ్రామాలకు ఈ పథకం ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం జరుగు తుందని అధికారులు, కలెక్టర్ కు వివరించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తాగునీటి పథకంకు సంబంధించిన రాపిడ్ శాండ్ ఫిల్టర్స్ యూనిట్‌ను, పంపు హౌస్‌ను, వాటర్ టెస్టింగ్ ల్యాబ్‌ను సంబంధిత రిజిష్టర్స్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎప్పటికప్పుడు వాటర్ శాంపిల్స్‌ను టెస్ట్ చేస్తూ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం కొండపికు సంబంధించి చెత్త దంప్పింగ్ ప్రదేశాన్ని పరిశీలించారు.ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పారిశుద్ధ్య కార్యక్రమం పటిష్టంగా అమలు జరగాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మర్దన్ ఆలీ, తహశీల్దార్ కిరణ్ కుమార్, ఎంపిడిఓ నాగమణి, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ది ప్రెస్‌క్లబ్ సభ్యులకు తన వంతు సహకారం అందిస్తా

### టిడిపి ఇంచార్జి గూడూరు ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 18)
ది ప్రెస్‌క్లబ్ సభ్యులకు తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి ఇంచార్జి గూడూరు ఎరిక్షన్ బాబు, "ది ప్రెస్ క్లబ్ యర్రగొండపాలెం అధ్యక్షుడు కాకర్ల కోటయ్యని శాలువా పూలమాలతో సత్కరించాడు. ఆయనతో పాటు కార్యకర్తలు, నాయకులు అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ "ది ప్రెస్ క్లబ్ యర్రగొండపాలెం,,"అభివృద్ధికి తన వంతు సహాయ, సహకారాలు కమిటీలోని ప్రతి సభ్యులకు ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే ప్రతి ఒక్క సభ్యులను ప్రత్యేకంగా గుర్తించుకొని వారికి పూర్తి భరోసా కల్పిస్తానని తెలిపారు. ప్రత్యేకంగా అధ్యక్షులు కాకర్ల కోటయ్యకు ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నందున సభ్యుల అభివృద్ధికి అధికారులతో సమన్వయం చేసుకుని, తగిన విధంగా పనులు చేయించుకోవాల్సిన బాధ్యత మీకు ఉందని గుర్తు చేశారు.
ప్రభుత్వ అధికారులకు, నాయకులకు మధ్య సమన్వయ కర్తలుగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేలా అధికారులకు, ప్రజలకు మధ్య సంధానకర్తలుగా సమాజంలో సాంఘిక బాధ్యతలు కలిగిన వ్యక్తులుగా ముందుండేలా బాధ్యతలను ఆయన గుర్తు చేశారు.

# ఘనంగా డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రం ప్రారంభం

### కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు దామచర్ల, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు రియాజ్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)
స్థానిక కొండయ్య బంకు సెంటర్ వద్ద ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఒంగోలులో మొట్టమొదటిసారిగా డోక్కా సీతమ్మ అన్నదాన కేంద్రాన్ని ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ప్రారంభించారు. జనసేన పార్టీ నాయకులు జడ బాల నాగేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అన్నదానం కేంద్రం ద్వారా ఆహారం అందలేని పేదవారికి సరఫరా చేయబట్టడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ ఒంగోలు నగరంలో ఆహారం లేక అలమటించే పేదవాడు ఉండకూడదన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ డొక్కా సీతమ్మ తన ఇంటికి ఆకలితో కూర్చున్న వారికి అన్నం పెట్టకుండా పంపేది కాదన్నారు. అటువంటి డొక్కా సీతమ్మ పేరుతో అన్నదాన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన డొక్క సీతమ్మ అన్నదాన కేంద్రాలు జిల్లా వ్యాప్తంగా విస్తరించాలని కోరారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని తొలిటిసారిగా ఒంగోలులో డొక్కా సీతమ్మ అన్నదాత కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇందుకోసం జడ బాల నాగేంద్ర ఎంతో కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా మైక్ విత్ చేతుల మీదుగా అన్నదానం ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొతారి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, కార్పొరేటర్ మలగా రమేష్, జనసేన పార్టీ రాష్ట్ర నాయకురాలు రాయపాటి అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరో రోజు శ్రీ సాయి అఖండ సాయి నామ సప్తాహం





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 18)
కనిగిరి శ్రీశ్రీ షిర్డీ సాయిబాబా దేవస్థానం నందు 13వ తేదీ నుంచి జరుగుతున్న శ్రీ సాయి అఖండ సాయి నామ సప్తాహం 6 వ రోజు బాబా వారికి ప్రత్యేక పూజలు, అభిషేకములు జరిగాయి. శ్రీ సాయి సేవ మహిళా బృందం వారు పట్టణంలో భిక్ష కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు, గిరిజన కాలనీలలోని పేదలకు 300 మందికి దుప్పట్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రమణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, టంగుటూరు గోవిందరావు, ఏసి చెంచులు, వి. సి రామశాస్త్రి, మండల వెంకటేశ్వర్లు, బద్వేటి కృష్ణమూర్తి, ఇన్నమూరి సుబ్బారావు, సంజీవయ్య, కొప్పు కోటయ్య పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అవసరం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సూపర్‌వైజర్ కమల కుమారి




(షణ్ముఖవెలుగు, వెలిగండ్ల, జులై 18)
సీజనల్ వ్యాధులు బారిన పడకుండా ఉండాలి అంటే మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వెలిగండ్ల ఐసిడిఎస్ సూపర్వైజర్ కమల కుమారి అన్నారు. గురువారం మండలంలోని రామగోపాలపురం గ్రామంలో మిషన్ శక్తి వాత్సల్య వంద రోజులు కార్యక్రమంలో భాగంగా పరిసరాల శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. రామగోపాలపురంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమీపంలో చేతిపంపుల దగ్గర నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధులు దోమల ద్వారా వ్యాపించి డెంగీ, మలేరియా, టైఫాయిడ్ పలు వ్యాధులకు గురికాకుండా పిల్లల్ని, పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ వాత్సల్య ఏపీఓ శ్రీనివాస్ నాయక్ , అంగన్‌వాడీ కార్యకర్తలు కృపా జ్యోతి, నారాయణమ్మ, మిరియాము, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జనసేన

### 4వ విడత క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రక్రియ



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, జులై 18)
జనసేన పార్టీ అధ్యక్షుడు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కనిగిరి నియోజకవర్గంలోని పామూరు పట్టణంలోనీ స్థానిక మదన వేణుగోపాల స్వామి గుడి వద్ద జనసేన పార్టీ నాలుగో విడత క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రక్రియ కార్యక్రమం మొదలు పెట్టారు జనసేన క్రియ వాలంటీర్లు, జనసైనికులు. ఈ సందర్భంగా మొదటి సభ్యత్వం వల్లంశెట్టి సుధాకర్ కుమార్తె, వల్లంశెట్టి సుమ శ్రీకి నమోదు చేశారు. ఈ కార్యక్రమం జులై 18 నుంచి 28 వరకు ఉంటుందన్నారు. అభిమానులు, జనసైనికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రియా వాలంటీర్లు వెంగల శెట్టి బాబురావు, గుత్తి మహి రాయల్, వల్లం శెట్టి సుధాకర్, నరసింహారావు, నెట్టూరి ఏసు రత్నం, దిండు రమేష్, విష్ణు, పత్తి రమణయ్య, కోటి, వాసు, తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాల్లో వైసీపీ నేతలు ప్రజాధనాన్ని కొల్లగొట్టారు

– మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 18)
ఇళ్ల పట్టాలు వైసిపి నేతలు ప్రజాధనాన్ని కొల్లగొట్టారని వీరి దగ్గర నుంచి ప్రతి రూపాయి వసూళ్లు చేసి ప్రజా ఖజానాకు జమ కడతామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తక్కువ ధరకు రైతులు వద్ద నుంచి భూములు కొనుగోలు చేసి ప్రభుత్వానికి ఎక్కువ ధరకు భూములు అమ్మిన విషయాన్ని శ్వేత పత్రం ద్వారా ఆధారాలతో సహా వెల్లడించడం జరిగిందని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో 1.75 లక్షల ఎకరాల భూ ఆక్రమణలు జరిగాయని వాటి విలువ సుమారు రూ.35,576 కోట్లపై మాటేనని అన్నారు. ఇళ్ల పట్టాల పేరుతో 10,000 ఎకరాలు, ఇసుక దందాలో రూ.9,750 కోట్లు దోచుకున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన అత్యంత ప్రమాదకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో 512 రద్దు చేయడం జరిగిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో వైసిపి నేతలు పాల్పడ్డారని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఆఫీసర్‌గా ప్రైవేటు వ్యక్తిని నియమించి పేద వర్గాల భూములను దోచుకునేందుకు వైసీపీ పన్నాగం పన్నిందని విమర్శించారు. గుజరాత్‌లో ఉన్న ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని మన రాష్ట్రంలో కూడా తెస్తామన్నారు. విశాఖలో రామానాయుడు స్టూడియోతో పాటు వృద్ధాశ్రమానికి ఇచ్చిన హయగ్రీవ భూములు తిరుపతి రేణిగుంట లోని మఠం భూములను దస్పల్ల భూములను పుంగనూరులో982 ఎకరాలను దోచుకున్నారని ఆరోపించారు. ఋషికొండలో రూ.500 కోట్ల ప్రజాధనంతో ప్యాలెస్ కట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఘనత వైసిపికే దక్కుతుందన్నారు. భూ హక్కు పత్రం పేరుతో రూ.13 కోట్లు తన ప్రచారం కోసం ఖర్చు చేశారని విమర్శించారు. వైసిపి జిల్లా కార్యాల యాల కోసం నామమాత్రం రుసుముతో 33 ఏళ్ల లీజు పేరుతో రూ.300 కోట్ల విలువైన భూములు కేటాయించుకున్నారని అన్నారు. కొండలను సైతం వైసీపీ ప్రభుత్వం అనకొండ లాగా మింగేసి గుండులు చేశారని అన్నారు. వైసిపి ఎమ్మెల్యేలు భూగర్భ వనరులను తవ్వేశారని ఇసుకాసురుల అవతారమెత్తి ఇసుకను మింగేసారని ఆరోపించారు. ఉచిత ఇసుక విధానాన్ని జగన్ ప్రభుత్వం రద్దుచేసి భావన నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేసిందని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ నిధిని శాతం వైసీపీ నేతలు వదిలిపెట్టలేదన్నారు. గృహ నిర్మాణ శాఖకు సరఫరా పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను మింగేసారని మింగేసిన ఇసుకతో రాష్ట్రంలో సుమారు రూ.10 లక్షలకు పైగా ఇల్లు నిర్మించుకోవచ్చు అన్నారు.

# ఎంపీ విజయసాయిరెడ్డి అనుచిత వ్యాఖ్యలపై కనిగిరిలో జర్నలిస్టుల నిరసన ర్యాలీ

మానవహారం చేసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపిన జర్నలిస్టులు

విజయ్ సాయిరెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో, ఎస్ఐకి వినతిపత్రం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 18)
రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి జర్నలిస్టులు, మీడియా సంస్థల యాజమాన్యాలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కనిగిరిలో గురువారం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలను ధరించి జర్నలిస్టులు నిరసన ర్యాలీ చేపట్టారు. చర్చి సెంటర్లో మానవహారం చేపట్టిన జర్నలిస్టులు. ధర్నా చేపట్టి ఎంపీ విజయసాయికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా గాంధీ విగ్రహం వద్దకు చేరుకొని అక్కడ బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం కనిగిరి ఆర్డీవో జాన్ ఇర్విన్, ఎస్సై టీ త్యాగరాజుకు జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ విజయసాయి రెడ్డి పై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు మాట్లాడుతూ ఒక గౌరవప్రదమైన ఎంపీ స్థానంలో ఉన్న విజయసాయిరెడ్డి తన స్థాయి మరిచి జర్నలిస్టులు మీడియా సంస్థల యాజమాన్యాలపై విషం కక్కుతూ సభ్య సమాజం తలదించుకునే విధంగా బహిరంగంగా దుర్భాషలాడడం తగదన్నారు. ఇటువంటి వ్యక్తి ఎంపీగా ఉండడానికి అనర్హుడని అన్నారు. తక్షణం రాష్ట్రపతి కలగజేసుకొని విజయసాయిరెడ్డి రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, అదేవిధంగా పోలీసులు కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు షఫీ, తిరుమల, మస్తాన్ బాష, మాకినేని నరసింహారావు, వేమ నరసింహారావు, నున్నా కృష్ణ, చందన షరీఫ్,ఎంవి నారాయణరెడ్డి, ఖాదర్ బాషా, జి బాల చెన్నారావు, బుజ్జి, గురవయ్య, మీరా మొహిద్దీన్, ధూళిపాళ్ల మల్లికార్జున, మురళి, పట్నం తిరుపతయ్య, విజయరామరాజు, రంగారావు, రాధాకృష్ణమూర్తి, ప్రసాద్, బసవయ్య, వాసు, దానయ్య, ఎస్‌కె నజీర్, పులి రాంబాబు, నాగరాజు, బి భాస్కర్, జీవీఎన్ యాదవ్, జీవరత్నం, నాయబ్ రసూల్, చిట్టి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యాన్ని పటిష్టం చేయండి

– ప్రజారోగ్యాన్ని పరిరక్షించండి
– మండల అభివృద్ధి అధికారికి
– వైసీపీ నాయకుడు ఉజ్వలరెడ్డి విన్నపం




(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, జులై 18)
సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలో పారిశుధ్యని పటిష్టం చేసి మండల ప్రజానీకానికి మంచి ఆరోగ్యం కల్పించాలని సత్యవేడు నియోజకవర్గ ప్రచార కార్యదర్శి ఓడూరు ఉజ్వల రెడ్డి స్థానిక మండల అధికారి ప్రసాద్‌కి విన్నవించారు. మండలానికి కొత్తగా ఎంపీడీవోగా నియమితులైన ప్రసాద్‌ని మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం, మండల స్థితిగతులపై చర్చించి వర్షాకాలంలో కాలానుగుణ వ్యాధులను విష జ్వరాలని అరికట్టడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో మురికినీటి కాలువలు, పాడుబడిన బావులు, వాటి పరిశుభ్రతులను , ఇంటి పరిసరాలను ఏ విధంగా శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన సదస్సు కల్పించాలని ఆయన కోరారు. ప్రజలందరూ కాలానుగుణ వ్యాధులు ప్రభలకుండా ఉండేందుకు వైద్యాధికారులు, సంబంధిత అధికారుల సూచనలు, సలహాలు తూచా తప్పకుండా పాటించి సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలందరూ ఉండాలని ఆయన కోరారు.

# అన్నక్యాంటీన్‌లకు పలువురి విరాళం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)
గత ప్రభుత్వంలో స్థానిక ఒంగోలు నగరంలో ఏర్పాటు చేసిన నాలుగు అన్నా క్యాంటీన్ను ఏర్పాటు చేయగా వైసీపీ ప్రభుత్వం వచ్చాక జగన్‌రెడ్డి అన్న క్యాంటీన్‌లను పూర్తిగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వీర్యం చేసి పేదల పొట్ట కొట్టాడు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రభుత్వం చేత నడిపించేంతవరకు వుండకుండా పేదల ఆకలి తీర్చేందుకు నగరంలోని 4 అన్నా క్యాంటీన్ వద్ద దామచర్ల జనార్దన్ వారి సొంత నిధులు, దాతల సహకారంతో పునః ప్రారంభించడం జరిగినది. దాతలు తమ వంతుగా ఆర్థిక సాయాన్ని అందిస్తూ వస్తున్నారు. దీంతో గత 32 రోజులుగా ఒంగోలు నగరంలో వున్న 4 అన్నా క్యాంటీన్‌ల వద్ద అన్నదానం నిర్విరామంగా కొనసాగుతూ చాలామంది పేదలకు జనార్దన్ ఆకలి తీరుస్తున్నారు. బుధవారం నారాయణ విద్యాసంస్థల కరెస్పాండంట్ కొల్లా సౌజన్య , వారి కుమార్తె శైలజ రూ.1 లక్ష, జంపాణి కృష్ణమోహన్ రూ.25వేలు, చేకూరి పూర్ణచంద్రరావు రూ.20 వేలు, అగ్రికల్చర్ ఏఓ పోతినేని వెంకట్రావు రూ.50 వేలు విరాళం అందించారు.




# గూడూరు పట్టణంలో దారుణం

హెడ్ కానిస్టేబుల్ తల పగలగొట్టిన బెంగాల్ వాసి

అక్కడికక్కడే కుప్పకూలిన

హెడ్ కానిస్టేబుల్ దాసు, పరిస్థితి విషమం

నిందితుడు లల్తూ కలిండి పోలీసు యూనిఫామ్ చూస్తే

ఉన్మాదిలా మారే విచిత్ర నేర ప్రవర్తన కలిగి ఉన్నాడు

(షణ్ముఖ వెలుగు, గూడూరు, జులై 18)
గూడూరు పట్టణంలోని సాధుపేట సెంటర్లో గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న దాసు, మరో కానిస్టేబుల్ టీ తాగేందుకు బైకు ఆ దిగి నడిచి దుకాణంలోపలికి వస్తుండగా వెనక వైపు నుండి హఠాత్తుగా వచ్చిన లల్తూ కలిండి అనే పశ్చిమ బెంగాల్‌కు చెందిన 24 ఏళ్ల ఉన్మాది హెడ్ కానిస్టేబుల్ దాసును కర్రతో తలవెనక వైపు కొట్టడంతో తలకు తీవ్ర ఘాయమై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఇది చూసి వెంటనే స్పందించిన పక్కనే ఉన్న కానిస్టేబుల్ స్థానికులు నిందితుడిని పట్టుకొని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టగా నిందితుడు లల్తూ కలిండి పోలీస్ యూనిఫాం చూస్తే సైకో లా మారిపోతాడని తెలిసి పోలీసులు అవాకయ్యారు. కానిస్టేబుల్‌పై జరిగిన దాడి ఘటన మొత్తం అక్కడ ఉన్న సీసీ కెమెరా రికార్డులో నమోదైంది.

# రాజ్యసభ నుంచి విజయసాయి రెడ్డిని భర్తరఫ్ చేయాలి

జర్నలిస్టులు డిమాండ్

జర్నలిస్టులపై విజయసాయిరెడ్డి చేసిన వాఖ్యలను ఖండిచిన జర్నలిస్టులు

ఒంగోలులో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)
రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఒంగోలులో ఏపీయుడబ్ల్యూజే, ఏపీఈజేఏ నేతలు ఒంగోలులో కదం తొక్కారు. జర్నలిస్టులపై విజయసాయిరెడ్డి వాడిన పదజాలంపై తప్పు బట్టారు. పెద్దల సభలో ఎంపీగా ఉన్న విజయసాయి రెడ్డి ప్రవర్తన తీరు సభ్యసమాజంలో ప్రజలు అసహించుకునే విధంగా ఉందన్నారు. రాజ్యసభ నుంచి విజయసాయి రెడ్డిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఒంగోలులో చర్చి సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు జర్నలిస్టులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. రాజ్యాంగ బద్దంగా ఉన్న రాజకీయ నేతలు అసభ్య పదజాలం వాడితే వెంటనే వాళ్ళను రాజ్యాంగ పదవుల నుంచి తొలగించే విధంగా చట్టాలు తీకురావాలని కోరారు. ఇప్పటికైనా ఎంపీ విజయసాయి రెడ్డి జర్నలిస్టులకు బహిరంగగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే నాయకులు విశాలాంధ్ర సురేష్, కనకయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ నాయకులు కె. సురేష్ కుమార్, బి.వెంకట్రావు, పి.శ్రీనివాసరావు, ఎం.జయరామ్, ఎం.మురళీ, ఎం.సాయిరామ్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి



(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, జులై 18)
ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించి, ప్రాణాలు కాపాడుకోవాలని నాయుడుపేట జడ్జి ఇ సంయుక్త అన్నారు. హెల్మెట్ వినియోగంపై ప్రజలు అవగాహన కల్పించడంలో భాగంగా గురువారం నాయుడుపేట పట్టణంలో స్థానిక న్యాయవాదులతో కలిసి జడ్జి ఇ.సంయుక్త ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ గ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జడ్జి ఇ.సంయుక్త మాట్లాడుతూ హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ద్విచక్ర వాహన సాధకులు హెల్మెట్ వినియోగించడం వలన ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి బయటపడే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పసల గంగా ప్రసాద్, ఏపీపీ స్వాతి పట్టణ సీఐ శ్రీనివాస్ రెడ్డి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రూ.20 వేలు అందించిన మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు



(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జులై 18)
అనాదిగా అందిస్తున్న నగదును ఈ ఏడాది కూడా మొహరం పండుగ సంధర్భంగా పట్టణంలో ముస్లిం బజారు సోదరులకు మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు రూ.20 వేల నగదును ప్రకటించి దర్శి కార్యాలయ ప్రతినిధి మండాది సుబ్బారావు చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి ఏటా మొహరం పండుగను పురస్కరించుకుని నగదును అందజేస్తున్నందుకు మాజీ మంత్రి శిద్ధా రాఘవరావుకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మృతి చెందిన రత్నమ్మ కుటుంబాన్ని పరామర్శించిన శ్రీవాణి



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 18)
సూళ్లూరుపేట కోటపోలూరు అగ్రహారం గ్రామనికి చెందిన ఏంపలా రత్నమ్మ స్వర్గస్తులయ్యారు. ఈ సందర్భంగా హర్షన్న యువ సైన్యం వ్యవస్థాపకురాలు, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు ఇసునాక శ్రీవాణి రత్నమ్మ కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పి, రూ.500 ఆర్థిక సాయం అందజేశారు.

# బాల కార్మికుల నిర్మూలన, బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)
దళిత బహుజన్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బాల కార్మికుల నిర్మూలన, బాల్య వివాహల నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఒంగోలులోని దత్తాత్రేయ కాలనీలో దళిత బహుజన్ రిసోర్స్ సెంటర్ ఒంగోలు సిటీ కోఆర్డినేటర్ గుత్తి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్లకు బాల కార్మికుల నిర్మూలన, బాల్య వివాహల నిర్మూలనపై అవగాహన సదస్సును నిర్వహించారు. దత్తాత్రేయ కాలనీ ప్రెసిడెంట్ కె.లక్ష్మయ్య మాట్లాడుతూ బాలికలకు 18 సంవత్సరాలు, బాలురుకు 21 సంవత్సరాలు నిండితేనే వివాహం చేసుకోవాలని చెప్పారు. ఈ వయసు కంటే ముందుగానే వివాహం చేసుకోవడం వల్ల ఆడపిల్లల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలియజేశారు. బాల్య వాహాలు చేసుకోవడం చట్టరిత్యా నేరమని తెలియజేశారు. కె.అంకయ్య మాట్లాడుతూ బాల బాలికలను కర్మాగారాలలో, హెూటల్లో, షాపులలో,మార్కెట్ సెంటర్లలో, ఇంటి పనులలో ఉపయోగించకూడదని తెలియజేశారు. బాలలను కార్మికులుగా ఉపయోగించటం చట్టరీత్యా నేరమన్నారు. యజమానులు బాలబాలికలను పనుల్లో పెట్టుకొనటం వల్ల వారు ప్రభుత్వం తీసుకొని చర్యలకు శిక్ష అర్హులు అవుతారని చెప్పి తెలియజేశారు. బాల బాలికలకు ఉచిత నిర్బంధ విద్యను ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. బాల బాలికలు పనుల్లోకి వెళ్ళకుండా బడులకు వెళ్లాలని చెప్పి తెలియజేశారు. ఒకవేళ బలవంతంగా పెట్టి సేకరి చేయించే యజమానులపై పోలీసు వ్యవస్థ తగు చర్యలు తీసుకుంటుంది అని చెప్పి తెలియపరిచారు. ప్రథమ్ ఎన్జీవో మెంటర్ పి.జాన్ బాబు మాట్లాడుతూ వివిధ రకములైన కారణములతో విద్యకు దూరమైన యువతీ, యువకులకు, బాల బాలికలకు ప్రథమ్ ఎన్జీవో స్కిల్ ప్రోగ్రామ్స్‌లో 45 రోజులు శిక్షణను అందించి ఆ తర్వాత వారికి ఉద్యోగం కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. హాస్పిటాలిటీ, ఆటోమోటివ్, బ్యూటీ పార్లర్,హెల్త్ కేర్ , ఎలక్ట్రిషన్ నందు 45 రోజులు శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి కల్పించబడునని తెలియజేశారు. అనంతరం ఉద్యోగం కల్పించబడునని చెప్పారు. బాల బాలికలు, యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఒంగోలు సిటీ కోఆర్డినేటర్ గుత్తి.కోటేశ్వరరావు మాట్లాడుతూ బాల,బాలికలు అందరూ కూడా చదువుకోవాలని తెలియజేశారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని తెలియజేశారు. బాల,బాలికల అభివృద్ధికి బాల్య వివాహాలు అవరోధంగా ఉన్నాయన్నారు. బాల్య వివాహాలను, బాల కార్మికుల నిర్మూలనను అరికట్టవలసిన బాధ్యత ప్రతి పౌరుడు పైన ఉందని పేర్కొన్నారు. బాల కార్మికులు పని ప్రదేశంలో అధిక ఒత్తిడిని, శ్రమ దోపిడిని, విద్యలేమిని, లైంగిక దాడులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వాటిని నివారించడానికి పోలీసు వ్యవస్థ ప్రతిష్టంగా పనిచేస్తుందని వెల్లడించారు.

# సర్వసభ సమావేశంకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హాజరు

## ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు రమేష్




(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, జులై 18)
తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, వరదయ్యపాలెంలో గురువారం సర్వసభ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంకు మొదటిసారిగా కూటమి అభ్యర్థి కోనేటి ఆదిమూలం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు అయినా కడివేటి రమేష్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ నిర్మల్ , ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గజమాల, సాలువతో ఎమ్మెల్యే ఆదిమూలను సత్కరించి, టపాకాయల మోత నడుమ, పూల వర్షం కురిపిస్తూ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ తనపై చూపిస్తున్న ఈ అభిమానాన్ని ఎప్పటికీ మరిచిపోలేను అని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పద్మప్రియ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ప్రజలకి సేవ చేసే భాగ్యాన్ని అధికారులు సద్వినియోగం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి మండల ప్రగతికి కృషి చేయాలని కోరారు. అభివృద్ధిపనుల నాణ్యతలో రాజీ పడద్దని, అవినీతికి పాల్పడకుండా నిజాయితీగా పని చేయాలని ఎమ్మెల్యే అధికారులకు ఉద్బోధించారు. అలాగే వివిధ శాఖలలో సాధించిన పురోగతి లక్ష్యాలను ఉద్దేశించి దశ నిర్దేశమును అధికారులు సూచించారు. అలాగే మౌలిక వసతులు కల్పనలో మండలాన్ని మొదటి స్థానం ఉంచాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులు వివిధ శాఖలలో వివిధ పంచాయతీలలో అవసరమై మౌలిక వసతులు ,నిధులు వివిధ దశల్లో ఉన్న పనుల గురించి ఎమ్మెల్యే వివరించారు. అనంతరం కార్యక్రమంలో ఎమ్మెల్యేని సాక్షి హరి, పలువురు అధికారులు ,సర్పంచులు నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రసాద్ తహసీల్దార్ ఉదయభారతి, సీఐ దివాకర్ రెడ్డి , జడ్పిటిసి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ పద్మావతి, వైస్ ఎంపీపీ శ్యామల, సింగిల్ విండో ఛైర్మెన్ హరిరెడ్డి, టీడీపీ అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జి పన్నెం నిర్మల్, ప్రధాన కార్యదర్శి దశరథన్, మాజీ అధ్యక్షుడు చలపతినాయుడు, భారతీయ జనతా పార్టీ జిల్లా యువ మోర్చా కార్యదర్శి దిలీప్ రాయల్, భాస్కర్ రెడ్డి, మోహన్ నాయుడు, ముని యాదవ్, జై చందర్ నాయుడు శ్రీనివాస నాయుడు, తెలుగు యువత మాజీ అధ్యక్షుడు మహేష్ హరి చౌదరి, సురేష్ చౌదరి, సుదర్శన్ రెడ్డి, జనసేన నాయకులు తడ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 18)
కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని సచివాలయంలో వివిధ శాఖల అధికారులు, మున్సిపాలిటీ అధికారులు సమన్వయము కలిసి పనిచేయాలని కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం పురపాలక సంఘంలోని కౌన్సిల్‌హాల్ సచివాలయ అధికారులతో, మున్సిపాలిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సచివాలయంలోని వివిధ శాఖల అధికారులు మున్సిపాలిటీ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి జవాబుదారీగా పనిచేయాలని ఆయన తెలిపారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులకు సూచించారు. పట్టణంలోని రోడ్లు, కాలువలను శుభ్రపరచి ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. మున్సిపల్ కమిషనర్ రంగారావు మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలకు మెప్మా సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఇళ్లలోని చెత్తను కాలువలో, ఖాళీ ప్రదేశాలలో వేయకుండా పారిశుధ్య కార్మికులు తమ ఇండ్ల వద్దకు వచ్చినప్పుడు వారికి చెత్తను అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో మేనేజర్ ప్రసాదు టౌన్ ప్లానింగ్ అధికారి వివేకానంద కుమార్, ఏఈ కోటేశ్వరరావు, మెప్మా సిఎంఎం రఘు, సచివాలయ, మున్సిపాలిటీ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారాయణ, ఎమ్మెల్యే దామచర్లకు ఘన స్వాగతం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)
రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నా క్యాంటీన్‌ను పరిశీలించడానికి ఒంగోలు వచ్చిన సందర్భంగా మంత్రికి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కు కోలాస్ హెూటల్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ వద్ద డిఎస్పీ ఆఫీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి బాబురావు స్వాగతం పలికారు.

# క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్






(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, జులై 18)
జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు గురువారం ఏర్పాటు చేసిన ముఖ్య సమావేశంలో జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంను జనసేన నాయకులతో కలిసి ప్రారంభించారు. అలాగే ఈ సమావేశంలో జనసేన నాయకులతో ఎన్డీఏ కూటమి పార్టీలతో సమన్వయం పాటించి ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రామ్ కమిటి సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు మరియు ఆవుల వెంకట్, జిల్లా లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీ శైలజ, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జనసేన వీర మహిళలు పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, పూజా లక్ష్మీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లోనే ప్రజలకు సుపరిపాలన




## గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు, అక్రమాల పై వాస్తవ పరిస్థితులను వివరించేందుకు శ్వేత పత్రాలు విడుదల

## సహజ వనరులు దోచుకున్న గత పాలకులు

## చంద్రబాబు మంచి నిర్ణయాలు తీసుకుంటున్నారు

## రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 18)
నెల్లూరు నగరంలోని సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో గురువారం రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోపే ప్రజలకు సుపరిపాలన అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో మంచి నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు, అక్రమాలపై వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించేందుకు శ్వేత పత్రాలను విడుదల చేస్తున్నారని వివరించారు. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు. సచివాలయాన్ని నిర్లక్ష్యం చేసి పాలన సాగించారని వివరించారు. అమరావతి ప్రాంతాన్ని బీడుగా మార్చారన్నారు. వచ్చే రెండేళ్లలో అమరావతిని అద్భుతమైన రాజధానిగా తీర్చిదిద్ది రాష్ట్రానికి అందించేందుకు చంద్రబాబు శ్రమిస్తున్నారని వివరించారు. అమరావతి పరిసరాల్లో జంగిల్ క్లియరెన్స్ కే రూ.36 కోట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెచ్చిస్తున్నారని, గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగం నిర్వీర్యమైందన్నారు. సిలికా, ఇసుక, తెల్లరాయి, గ్రానైట్, మట్టి లాంటి సహజ వనరులను దోచుకున్నారన్నారు. కేవలం తెరలు..పరదాలకే గత ప్రభుత్వ పాలన పరిమితమైందన్నారు. రైతుల భూములకు నష్టం కలిగించే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామన్నారు. దేశంలో ఆంధ్ర ప్రదేశ్ తప్ప ఏ రాష్ట్రం కూడా ఈ చట్టాన్ని అమలు చేయలేదన్నారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలు కూడా ఈ చట్టాన్ని అమలు చేయలేదన్నారు. ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు మూడు నెలల్లో సరికొత్త నూతన విధానాన్ని ప్రవేశపెట్టబోతున్నామన్నారు. గత ప్రభుత్వం మూడు నెలల క్రితం ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు ధాన్యం బకాయిలు చెల్లించకుండా మోసం చేసిందన్నారు. రైతులను ఆదుకునేందుకు పౌరసరఫరాల శాఖకు 2000 కోట్లు రుణాలు తీసుకునేందుకు తమ ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చిందన్నారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే వారిని ఆదుకునేందుకు నాబార్డు ద్వారా ఈ నిధులను తీసుకుని రైతులను ఆదుకుంటున్నామన్నారు. త్వరలోనే ధాన్యం కొనుగోలుకు కొత్త విధానానికి రూపకల్పన చేస్తామన్నారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి కుమారిపై వచ్చిన ఆరోపణలపై పూర్తిస్థాయిలో నివేదికలు తెప్పించుకొని తదుపరి చర్యల కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# కౌలు రైతులకు సిసిఆర్ కార్డులు పంపిణీ పై అవగాహన సదస్సు





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 18)
మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో సీసీఆర్ సి గురించి రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. రైతులకు సిసి ఆర్ సి గురించి వివరించారు. పౌలు కార్డుల వల్ల ఉపయోగాలు వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. ప్రభుత్వం అందించే రాయితీలు, ఉచిత పంటల బీమా ప్రకృతి వైపరీత్యాల వలన కలిగే అంత నష్ట పరిహారం మొదలైన పథకాలు ఏ విధంగా అయితే రైతులు పొందుతారో కౌలు రైతులు కూడా పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి సూచిం చారు. మండల తహసీల్దార్ మాట్లాడుతూ సిసిఆర్ కార్డు పరిమితి 11 నెలలు మాత్రమే అని తెలిపారు. అర్హులైన ప్రతి రైతు కౌలు కార్డుకు అప్లై చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కే కిషోర్ కుమార్ రెడ్డి, వ్యవసాయ అధికారి గోపికృష్ణ, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# తక్కువ ధరకు నిత్యావసరాలు



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 18)
మండలంలోని వేములపాడు గ్రామంలో ఆహార, పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో తక్కువ ధరకు బియ్యం, కందిపప్పు స్పెషల్ కౌంటర్ ఓపెన్ చేయడం జరిగిందని వినియోగదారులు ఉపయోగించుకోవాలని మండల తహసీల్దార్ కె. కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు.

# పాఠశాలకు రూ.30వేల బహుమతుల అందజేత





(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జులై 18)
మండలంలోని పాత సింగరాయకొండ పంచాయితీ పెద్ద గొల్లపాలెం ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారంతో ఆధునిక వసతులు, డిజిటల్ వసతులు ఏర్పాటుతో పాటు నోటు పుస్తకాలు, ఆఫీసు బల్లలు, కుర్చీలు, పెన్నులు, పలకలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారులు, కత్తి శ్రీనివాసులు , అవుల శ్రీనివాసులు మాట్లాడుతూ దాతలు పాఠశాల అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించడం ఎంతో సంతోషకరమని దాతలను శాలువాలతో సత్కరించారు. పాఠశాల ఉపాధ్యాయులు జలగం ప్రభాకర్ విద్యార్థులకు డిజిటల్ అంశాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్పుతున్నారని, ప్రధానోపాధ్యాయుని హిందీ నేర్చుకొని వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన విద్యార్థులకు వారి వారి మాధ్యమంలో మాట్లాడుతూ బోధన చేస్తున్నారని, నేను బడికి పోతా కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచిన ప్రధానోపాధ్యాయురాలు పుష్పరాణిని అభినందించారు. కార్యక్రమంలో దాతలు వేల్పుల సింగయ్య, మించల బ్రహ్మయ్య నక్క బ్రహ్మేశ్వర రావు స్కూల్ కాంప్లెక్స్ సెక్రెటరీ అగ్రిబోయిన రాంబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ నిర్వహణకు రూ.25 వేలు విరాళం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 18)
జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో అన్న కాంటీన్ నిర్వహణ కొనసాగుతుంది. అన్నా క్యాంటీన్ నిర్వహణకు తమ వంతు సహాయంగా మాకినేని సాయిరాం కుటుంబ సభ్యులు గురువారం ఎమ్మెల్యే నివాస గృహంలో రూ. 25 వేలు విరాళాన్ని అందజేశారు.

# అక్రమ లేఅవుట్లను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం

## చాలా లేఅవుట్లకు ప్రభుత్వ అనుమతులు లేవు కానీ కాకాణి అప్రూవ్ మాత్రమే ఉంది

## రాజకీయాలకు అతీతంగా అందరిపై చర్యలు తీసుకుంటాం

## అక్రమ లేఅవుట్లలో వ్యాపారుల లీలలను ఆధారాలతో సహా బయటపెట్టిన సోమిరెడ్డి

## పొదలకూరులో మీడియాతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 18)
సర్వేపల్లి నియోజకవర్గంలో పలు లేఅవుట్లు అక్రమాలకు నిలయంగా మారాయని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గుడి, బడితో పాటు పిల్లలకు ఆటస్థలం కూడా లేఅవుట్లు వేశారన్నారు. నెట్టెం భాస్కర్ లేఅవుట్లో మొదట 10 శాతం ఓపెన్ స్పేస్ చూపారు. చివరలో ఆ స్థలాన్ని కూడా ప్లాట్లుగా మార్చి అమ్ముకున్నారు..అనేక లేఅవుట్లలో ఇదే పరిస్థితి ఉందన్నారు. కాకాణి రమణారెడ్డి పేరుతో వేసిన లేఅవుట్‌కు ఎలాంటి అనుమతులు లేవు. వ్యాపారులు చూపించినవన్నీ నకిలీ పత్రాలేనని ఆరోపించారు. లేఅవుట్ ఆర్చిని కూడా ఆర్, బీ స్థలంలో కట్టారు. పొట్టేళ్ల కాలువను సైతం ప్లాట్లుగా మార్చేశారని విమర్శించారు. స్వర్ణ గార్డెన్స్ లోనూ నకిలీ పత్రాలతో ప్లాట్లను అమ్మకానికి పెట్టారు. అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి బరితెగించారన్నారు. ఒక లేఅవుట్‌లో 11 ఎకరాలకు అనుమతులు పొంది 14 ఎకరాలను లేఅవుట్లుగా మార్చారన్నారు. పరిశీలించే కొద్ది అక్రమాలు కోకొల్లలుగా వెలుగులోకి వస్తున్నాయని వివరించారు. డీటీసీపీ, నుడా, పంచాయతీ అనుమతులు లేవు..కానీ అన్నీ లేఅవుట్లకు కాకాణి అప్రూవ్ ఉందని ఎద్దేవా చేశారు. అక్రమ సంపాదన కోసం మరీ ఇంత బరితెగించాలా..ఆయన కానీ, నేను కానీ వెనుకా ముందూ పైకి వెళ్లేవాళ్లమే కదా, ఆయనేమైనా వెళుతూ వెళుతూ కంటైనర్లలో నోట్ల కట్టలు మోసుకుపోతాడా, అక్రమాలను ఎత్తిచూపితే బూతు పురాణం అందుకోవడం అలవాటుగా మార్చుకున్నాడని విమర్శించారు. అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకుంటే పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాలు పోతాయని చలించిపోయాడంటా..కొంచెమైనా నిజాయతీగా బతకాలి అన్నారు. నకిలీ పత్రాలు చూపించడం మాకు ఎప్పుడూ అలవాటు లేదన్నారు. ఈ జిల్లాలకు మట్టి, ఎర్రమట్టి, క్వార్ట్జ్, అక్రమ లేఅవుట్లు, అక్రమ టోల్ గేట్లు, నకిలీ డాక్యుమెంట్లు, కోర్టులో ఫైళ్ల మాయం, హిజ్రాలతో రౌడీయిజం, నకిలీ మద్యం లాంటి గొప్పలను పరిచయం చేసిన పెద్దమనిషెవరో ప్రజలందరికీ తెలుసనన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగియగానే ప్రతి అక్రమ లేఅవుట్ పై విచారణ తప్పదన్నారు. ప్రతి లేఅవుట్ లో 10 శాతం ఓపెన్ స్పేస్ ఏర్పాటు చేయిస్తాం. ఆక్రమణకు గురైన కాలువలు, కాలువ కట్టలను బఫర్ జోన్ తో సహా పునరుద్ధరిస్తామన్నారు. ద గ్రేట్ తహసీల్దార్ వీర వసంతరావు చరిత్రలో నిలిచిపోయేలా వెలగబెట్టిన ఘనకార్యాలు ప్రజల ముందుపెడతామన్నారు. ఇప్పటికైనా రియల్ ఎస్టేట్ వ్యాపారులు చేసిన తప్పులను ఒప్పుకుని, లోపాలను సరిదిద్దుకుని నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకోవాలని, కొనుగోలు దారులకు ఇబ్బందులు లేకుండా లేఅవుట్లను సరిదిద్దాలని హితవు పలుకుతున్నామని ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలిపారు.

# విజయ్ సాయి రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

## జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు ఎన్వీ రమణ డిమాండ్

## మీడియాపై ఎంపీ విజయ సాయిరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఏపీయుడబ్లూజె ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన.

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 18)




ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగు స్తంభం గా ఉన్న మీడియా, జర్నలిస్టులపై వైసీపీ పార్లమెంటు సభ్యులు వై.విజయసాయిరెడ్డి తన స్థాయి మరచి దిగజారుడు తనంతో మాట్లాడడం అమానుషమని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయుడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షులు ఎన్వీ రమణ విమర్శించారు. ఇటీవల మీడియా సంస్థల జర్నలిస్టులపై విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గురువారం ఉదయం జర్నలిస్టులు స్థానిక ప్రెస్ క్లబ్ నుంచి కోర్టు సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్వీ రమణ మాట్లాడుతూ మీడియా సంస్థలను బ్లాక్ మెయిల్ చేసే విధంగా విజయసాయిరెడ్డి మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజా ప్రతినిధులుగా ఉన్న సమయంలో వారిపై ఆరోపణలు వచ్చినప్పుడు నిరూపిం చుకునే ప్రయత్నం చేసుకొని నిర్దోషిగా బయటపడాలి కానీ హెచ్చరించే ధోరణితో మాట్లాడి, మీడియాను నియంత్రించాలనుకోవడం మూర్ఖత్వమన్నారు. దేశంలోనే పెద్దల సభగా పేరుగాంచిన రాజ్యసభ సభ్యునిగా ఉన్న విజయసాయిరెడ్డి ఒక సాధారణ పౌరుడిలా విచక్షణ కోల్పోయి జర్నలిస్టుల మీద విరుచుకు పడడం ఆయన నైజాన్ని గుర్తుకు తెచ్చుకున్నట్లుగా ఉందని విమర్శించారు. ఎంపీ పదవిలో ఒక్క క్షణం కూడా కొనసాగే నైతిక హక్కు విజయసాయిరెడ్డి కి లేదని, తక్షణమే ఆయన తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విజయసాయి రెడ్డి వ్యాఖ్యలను జర్నలిస్టులతో పాటు సమాజంలోని అన్ని వర్గాలు ముఖ్యంగా ప్రజాసంఘాలు తీవ్రంగా తప్పుపడుతున్నాయని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజల ఆగ్రహానికి గురికాకముందే విజయ్ సాయి రెడ్డి తన తప్పులను సవరించుకొని క్షమాపణ చెప్పాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎన్వీ రమణ కోరారు. అనంతరం విజయ సాయి రెడ్డి తన ఎంపి పదవికి రాజీనామా చేయాలని, మీడియా స్వేచ్ఛను కాపాడాలని కోరుతూ యూనియన్ నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి.మోహన్ రెడ్డి, ఏపీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కే అన్ను, యూనియన్ నాయకులు బి వి సుబ్బారావు తో పాటు పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# రొట్టెల పండుగకు ఏర్పాట్లు భేష్

# రొట్టెల పండుగను నిర్వహించడం విశేషం

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 18)
ప్రపంచ దేశాలలో ఎక్కడా లేని విధంగా నెల్లూరు జిల్లాలో రొట్టెల పండుగ నిర్వహించడం గొప్ప విశేషమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక బారా షాహిద్ దర్గా వద్ద రొట్టెల పండుగ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో మంత్రి సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీ ప్రజలు పండుగ వాతావరణంలో రొట్టెల పండుగను నిర్వహించడానికి ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. రొట్టెల పండుగలో పాల్గొనటానికి ప్రతిరోజు లక్షల సంఖ్యలో భక్తులు బారాషాహిద్ దర్గాకు వస్తున్నారన్నారు. బారా షాహిద్ దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. శుక్రవారం ఉదయం11 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు బారాషాహీద్ దర్గాకు వచ్చే భక్తులతో వర్చువల్ గా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి దర్గా వద్ద స్నానాల ఘాట్ల వద్ద ,ప్రార్థనా మందిరాలవద్ద, సుమారు 10 ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు. బారా షాహిద్ దర్గా వద్ద భక్తుల తొక్కిసలాట జరగకుండా పోలీస్అధికారులు పటిష్ట భద్రత కల్పించాలని చెప్పారు. బారా షాహిద్ దర్గా అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ,మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్, బారాషాహీద్ దర్గా కమిటీ చైర్మన్ ఖాదర్ బాషా, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్,అదనపు ఎస్పీ సౌజన్య, టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# శ్వేత పత్రాలు కాదు....

## ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ బడ్జెట్ రిలీజ్ చేయాలి

## జగన్‌ను ఓడించిన ఎస్సీ, ఎస్టీల సంక్షేమ పథకాల అమలుపై చంద్రబాబు చర్యలు తీసుకోవాలి

## దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)
ఎస్సీ ,ఎస్టీల సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ధరించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. గురువారం దర్శి వచ్చిన నీలం నాగేంద్ర విలేకరులతో మాట్లాడుతూ శ్వేత పత్రాల ప్రకటనతో ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. జగన్ పాలనలో బాధల్ని అవమానాల్ని భరించలేక, విసిగి వేసారి వైయస్ జగన్ను గద్దె దించాలనే లక్ష్యంతో ఓట్లు వేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ప్రజలకు వాస్తవాలు తెలుసన్నారు. దళితుల సంక్షేమం హక్కులకు సంబంధించిన 29 పథకాలను జగన్ ప్రభుత్వం నిలిపి వేసిందన్నారు. ఈ పథకాలను చంద్రబాబు ప్రభుత్వం తక్షణమే పునరుద్ధరించాలన్నారు. ఎస్సీ ఎస్టీ రిలీఫ్ బిల్లుల విడుదలను జగన్ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అడ్డుకుందన్నారు. ఎస్సీ ,ఎస్టీ బాధితులకు 90 రోజుల్లో రిలీఫ్ ఇవ్వాలని, పునరావాసం కల్పించాలని రిలీఫ్ నిబంధనలు ఉన్నా, జగన్ ప్రభుత్వం రిలీఫ్ బిల్లుల్ని చెల్లించేందుకు రెండు, మూడేళ్లు కాలయాపన చేసిందన్నారు. తనను ఓట్లేసి నాలుగోసారి ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టిన ఎస్సీ, ఎస్టీల రుణం చంద్రబాబు తీర్చుకోవాలని, రిలీఫ్ బిల్లుల బడ్జెట్ సత్వరమే రిలీజ్ చెయ్యాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, దళిత నాయకులు కాకుమాను రవి, గర్నెపూడి యోహాను, కోటా నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు సీసీఆర్ కార్డుల పంపిణీ పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 18)
కౌలు రైతులకు జారీ చేస్తున్న కౌలు రైతుల సి సి కార్డ్ ఉపయోగాల గురించి చాకిచెర్ల, భీమవరం రైతులకు వివరించేందుకు మండల వ్యసాయాధికారిణి తిరుమల జ్యోతి,గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యానవన సహాయకులు, గ్రామ రెవెన్యూ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# హెల్మెట్ వాడకం పై 'వన్ కె వాక్'





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 19)
మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, కనిగిరి కోర్టు న్యాయమూర్తి కె.భరత్ చంద్ర నేతృత్వంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధారణపై అవగాహన కలిగిస్తూ కనిగిరి కోర్టు నుంచి పామూరు బస్టాండ్, చెప్పుల బజారు,ఎం ఎస్ ఆర్ రోడ్డు, మీదగా కోర్టు వరకు "వన్ కె వాక్" కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న మోటార్ సైకిల్ ప్రమాదాలను అరికట్టడానికి హెల్మెట్ ధరించడంపై అవగాహన పెంచేందుకు వన్ కె వాక్ ప్రజా ర్యాలీ కార్యక్రమం నిర్వహించామని అన్నారు.హెల్మెట్ ధరించడం వలన తీవ్రమైన తల లేదా మెదడు గాయం ప్రమాదాన్ని తగ్గిస్తుందని వారు ముఖం, మెడకు తీవ్రమైన గాయం ప్రమాదాన్ని కూడా తగ్గించవచ్చునని అన్నారు. బైక్ , స్కూటర్ రైడర్స్ మరియు పిలియన్ రైడర్స్ అందరూ హెల్మెట్ ధరించడం తప్పనిసరని అన్నారు. హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో సరైన హెల్మెట్ ధరించడం కూడా అంతే ముఖ్యం అని అన్నారు. కార్యక్రమంలో కనిగిరి డివిజన్ డిఎస్‌పి రామరాజుతో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులు, ప్యానల్ నాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయవాదుల గుమస్తాలు, విజేత నీట్ ఐఐటి అకాడమీ కాలేజీ విద్యార్థులు, మండల న్యాయ సేవ అధికారిక సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.